# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 13, మే 2025 | 16 పేజీలు




## హోంగార్డ్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సిపి




8 లో..

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సోమవారం హోంగార్డ్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త

# వెల్‌కమ్ టూ రామప్ప

## సుందరీమణుల రాకకోసం ముస్తాబు

2లో



మిస్ వరల్డ్ పోటీలకు తొలిసారి తెలంగాణ గడ్డ వేదిక అయింది.. ప్రపంచ సుందరీ పోటీలకు తొలిసారి తెలంగాణ ఆతిథ్యమిస్తుంది.. సుందరీమణులు సంద ర్శించే పర్యాటక ప్రదేశం రామప్ప ఇప్పుడు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నాయి. ప్రపంచ సుందరీమణుల రాక కోసం సర్వం సిద్ధమైంది.. 14వ తేదీన 116 దేశాలకు చెందిన అందబామలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్పకు వచ్చి సందడి చేయనున్నారు. అందగత్తెలు తెలంగాణలోని వివిధ ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు, పుణ్యక్షేత్రాలను సందర్శించనున్నారు.

ప్రభాతవార్త, హుజూరాబాద్ / జమ్మికుంట ఆర్సీ

- సర్వాంగ సుందరంగా రామప్ప
- అందాల భామలు రాక...
- కట్టడిలో వానరల మూక..
- భద్రతా బలగాల ఆధీనంలో రామప్ప...
- సరికొత్త అందాలతో ముచ్చట
- గొలుపుతున్న హరిత హోటల్ ప్రాంగణం

## పెద్దపల్లి పట్టణ పరిశుభ్రతకై చర్యలు

తడి, పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పట్ల అవగాహన

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులతో అవగాహన



2లో

## ధాన్యం తూకంలో అవకతవకలు రైతుల ఆందోళన..

ధర్మపురి, ప్రభాతవార్త. ధర్మపురి మండలంలోని రాయపట్నం గ్రామంలో గల సొసైటీలో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని 3 కిలోలు అధికంగా తూకం వేయడంతో సోమవారం సాయంత్రం రైతులు ఆందోళన చేపట్టారు.



2లో

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్




2లో

## నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

### నేడే పాలీసెట్ పరీక్షలు

2 లో..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల జిల్లాలో ఈనెల 13వ తేదీన పాలిసెట్ ప్రవేశ పరీక్షకై అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 2025 26 విద్యా సంవత్సరంలో పాలిటెక్నిక్ లో మూడు సంవత్సరాల ఇంజనీరింగ్ నాన్ ఇంజనీరింగ్ డిప్లమో కోర్సులతో పాటు వ్యవసాయ వెటర్నరీ డిప్లమో పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ప్రభుత్వ నిబంధనల అనుగుణంగా ఏర్పాటు చేశారు.

# వెల్‌కమ్ టూ రామప్ప..

**కొత్తరూపు దిద్దుకుంటున్న రామప్ప..**

ప్రపంచ సుందరీమణుల రాక కోసం సర్వం సిద్ధమైంది.. వారి రాకతో అబ్బురపోయేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు..భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా రామప్పలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.. రామప్ప ఆలయం విద్యుత్ దీపాల కాంతులతో జిగేల్ మని వెలగను న్నాయి. రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన యునెస్కో గుర్తింపుపొందిన నిర్మాణం రామప్ప సందర్శనకు వస్తుండడంతో అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆ చారిత్రక నిర్మాణాలను చూసి సుందరీమణులు వావ్ అనిపించేలా కొత్త రూపుదిద్దుకోనున్నాయి.. విద్యుత్ దీపాల కాంతు లతో వెలిగిపోనున్నాయి.. అందగత్తెలను మించిన అందంతో మురిసిపోతున్న ఆ చారిత్రక నిర్మాణా లు ఎలా దగదగలాడు తుంటాయో ఈనెల 14న చూడాల్సిందే..

**ముమ్మరంగా అభివృద్ధి పనులు..**

రామప్పకు ప్రపంచ సుందరీమణుల రాక నేపథ్యంలో ప్రసాద్ స్కీంలో భాగంగా అభివృద్ధి పను లు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రాష్ట్ర పర్యాటకానికి మరింత ప్రాముఖ్యం తెచ్చేలా వీరిని రాష్ట్రంలోని పలు ముఖ్య ప్రాంతాలకు తీసుకొస్తోంది. ఈ నేపథ్యంలోనే వివిధ దేశాలకు చెందిన 30 మంది సుందరీమణులు మే 14న రామప్ప ఆలయంలోని అద్భుత శిల్పకళ సందర్శనకు రానున్నారు. రెండు గంటల పాటు రామప్ప ఆలయంలో సందడి చేయనున్నారు. అనంతరం సరస్సులో బోటు షికారు చేస్తారని, టూరిజం కాటేజీల్లో కాసేపు సేదతీరి వెళ్లనున్నారు. వారి పర్యటన సౌకర్యవంతంగా సాగేలా పనులు చేపట్టారు. ఇప్పటికే పర్యాటకులకు అనుగుణమైన సౌకర్యాలు ఉండేలా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన భవన సముదాయం ఏర్పాటుకు ప్రసాద్ పథకంలో రూ.62 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ పథకంలో మంజూరైన ఫుడ్ కోర్టు, స్టాళ్లు, మరుగుదొడ్లు, సమాచార కేంద్రం, విశ్రాంతి మందిరం, సమావేశ మందిరం, కాకతీయుల కళాతోరణం, ఫౌంటేషన్ నిర్మాణం, పచ్చదనం, సుందరీకరణ తదితర పనులు పూర్తయ్యాయి.

**అందాల భామలు రాక...**
**కట్టడిలో వానరల మూక..**

రామప్ప సందర్శనకు ప్రపంచ సుందరీమణుల రాకతో వారి భద్రత దృష్ట్యా రామప్ప దేవాలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న కోతులను అక్కడి నుంచి తరలిస్తున్నారు. రామప్ప దేవాలయ పరి సర ప్రాంతాల్లో కోతుల బెడద విపరీతంగా ఉంటుంది. ఎన్నో ఏళ్ల నుండి ఇక్కడే ఉన్న కోతులు ప్రజలను ముప్పతిప్పలు పెడుతున్నా యి. ఆలయానికి వచ్చిన భక్తుల చేతిలో తిను బండారాలు లాక్కొని వారిపై పడి గాయపరిచిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. సుందరీ మణుల ఇక్కడికి రానుడడంతో.. వారికి భద్రత కల్పించేందుకు కోతుల బెడద నుండి వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ప్రత్యే క జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఇందులో భాగం గానే రామప్ప పరిసరాల్లో సంచరిస్తున్న కోతుల ను వలవేసి పట్టుకొని వాటిని ఇతర సురక్షి త ప్రాంతాలకు తరలిస్తున్నారు. సరికొత్త అందాలతో ముచ్చట గొలుపుతున్న హరిత హోటల్ ప్రాంగణం. రామప్ప సరస్సు వద్ద ఫ్లోటింగ్ జెట్టీ బోటు, కట్టపై నుంచి సరస్సులోకి దిగేందుకు వీలుగా మెట్లు కట్టించారు. పర్యాటక శాఖకు చెందిన హరితా హోటల్ ను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. కట్టపై నుంచి హరితా హోటల్ వరకు రోడ్డు నిర్మాణ పనులు సాగుతున్నాయి. జాతీయ రహదారులపై గుంతలు పూడ్చడం, రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం, చెట్ల మొదళ్లకు రంగులు అద్దడం, మొక్కలు లేని చోట్ల నాటడం లాంటి పనుల్లో అధికారులు దగ్గరుండి పనులను పరిశీలిస్తున్నారు.

**రామప్ప సందర్శనకు అనుమతి లేదు..**

ప్రపంచ సుందరీమణులు యునెస్కో గుర్తింపు పొందిన రామప్పకు వస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ టీ.ఎస్. దివాకర అన్నారు. ఇది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమమని, సుందరీమణులు వస్తున్న రోజున రామప్ప సందర్శనకు అనుమతి లేదన్నారు. 14న సాయంత్రం 4 గంటల సమయంలో సుమారు 35 మందికి పైగా సుందరీమణులు రామప్ప దేవాలయాన్ని సందర్శించనున్నారని తెలిపారు. మూడు గంటల పాటు వారు అక్కడే ఉంటారని, దీంతో పాలంపేట సమీపంలోని ఆర్చి లోపలికి మధ్యాహ్నం 2 గంటల నుంచి అనుమతి ఉండదన్నారు. అదే విధంగా రామప్ప పరిసరాల్లో సుమారు 5 కిలోమీటర్ల వరకు డ్రోన్ కెమెరాలను నిషేధించినట్లు చెప్పారు. రామప్ప దేవాలయం లోపల పాత్రికేయులు ఎలాంటి ఫోటోలు, వీడియో తీయడానికి వీల్లేదని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లోనే అనుమతి ఉంటుందని, ఇతర ప్రదేశానికి వెళ్లడానికి వీలు ఉండదన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు తెలిసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, పూర్తిస్థాయిలో సహకరించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండాలన్నారు.

**భారీ బందోబస్తు ఏర్పాట్లు..**

రామప్పకు ప్రపంచ సుందరీమ ణుల రాకతో సుమారు వెయ్యి మందితో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ శబరీష్ అన్నారు. ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ప్రణాళిక సిద్ధం చేశామని, పోలీసు భద్రత బలగాల నడుమ కార్య క్రమం జరుగుతుం దని, భద్రతకు ఎట్టి పరిస్థి తుల్లోనూ ఆటంకం కలిగించకూడదని, ఈ కార్యక్రమం విజయ వంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తున్నామన్నారు. పాత్రికేయులు, ప్రజలు సహకరించాలని అన్నారు.

# నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
## నేడే పాలీసెట్ పరీక్షలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లాలో ఈనెల 13వ తేదీన పాలిసెట్ ప్రవేశ పరీక్షకై అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 2025 26 విద్యా సంవత్సరంలో పాలిటెక్నిక్ లో మూడు సంవత్సరాల ఇంజనీరింగ్ / నాన్ ఇంజనీరింగ్ డిప్లమో కోర్సులతో పాటు వ్యవసాయ వెటర్నరీ డిప్లమో పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ప్రభుత్వ నిబంధనల అనుగుణంగా ఏర్పాటు చేశారు. జిల్లావ్యాప్తంగా 2190 విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు. జగిత్యాల పట్టణంలో ఆరు (06) పరీక్ష కేంద్రాలు మరియు కోరుట్ల పట్టణంలో ఐదు (05) పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకు నిర్వహించనున్న పరీక్షకు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్లు ప్రొఫెసర్ అరిగేలా అశోక్ మరియు కె. విజయ మోహన్ తెలియజేశారు. పరీక్ష సమయానికి నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించేది లేదని విద్యార్థులు ముందుగానే సమయానుకూలంగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. జగిత్యాల పట్టణ కేంద్రంలో పరీక్షా కేంద్రాలు: .ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు, ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు, . ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్ హై స్కూల్ .నలంద డిగ్రీ కళాశాల. మొత్తం ఆరు పరీక్ష కేంద్రాలలో 2190 మంది విద్యార్థులు మరియు కోరుట్ల పట్టణ కేంద్రంలో పరీక్షా కేంద్రాలు: మాస్ట్రో జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జెడ్ పి హెచ్ ఎస్ (బాలికల) పాఠశాల, ప్రభుత్వ (బాలుర) జూనియర్ కళాశాల, ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్. మొత్తం ఐదు (05) పరీక్ష కేంద్రాలలో 1330 మంది విద్యార్థులు మొత్తం జిల్లాలో 3520 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని కోఆర్డినేటర్లు తెలిపారు. పాటించాల్సిన నిబంధనలు: ఓఎంఆర్ షీట్ రెండువైపుల విద్యార్థి వివరాలను పూర్తి చేసి సంతకం చేయవలసి ఉంటుంది విద్యార్థులు తమ వెంట హెచ్ బి /జెడ్ బి పెన్సిల్ బ్లాక్ .ఎరేజర్ బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే వాడాలి. పరీక్ష సమయానికంటే నిమిషం ఆలస్యమైన అనుమతించబడదు. హాల్ టికెట్ మీద ఫోటో ప్రింట్ కాని వారు పాస్పోర్ట్ ఫోటో ఐడి ప్రూఫ్ ఆధార్ కార్డు తెచ్చుకోవాలి. .పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్స్ పరికరాలు సెల్ఫోన్ స్మార్ట్ వాచ్ వస్తువులు అనుమతించబడవు. పరీక్షా కి ఇంజనీరింగ్ డిప్లమో చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు భౌతిక శాస్త్ర 30 మార్కులు రసాయన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుంది. వ్యవసాయం వెటర్నరీ డిప్లమో చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రంలో మరో 30 మార్కులకు పరీక్ష రాయాల్సి ఉంటుంది. ఇప్పటికే ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లాలో (11) పరీక్ష కేంద్రాల సూపర్ చీఫ్ సూపరిండెంట్, వీటికి స్టేట్ ప్రత్యేక పరిశీలకులుగా డాక్టర్ సిహెచ్ యాదయ్య హైదరాబాద్ పర్యవేక్షి స్తున్నారు అని జగిత్యాల జిల్లా సమన్వయకర్త ప్రొఫెసర్ అరిగేలా అశోక్ తెలియజేశారు. రూట్ ఆఫీసర్లుగా డాక్టర్ జి చంద్రయ్య, డాక్టర్ కొలగాని మహేష్, అసిస్టెంట్ కోఆర్డినేటర్గా డాక్టర్ పడాల తిరుపతి వ్యవహ రిస్తున్నారని తెలియజేశారు.

# ధాన్యం తూకంలో అవకతవకలు
## రైతుల ఆందోళన

ధర్మపురి, ప్రభాతవార్త. ధర్మపురి మండలంలోని రాయపట్నం గ్రామంలో గల సొసైటీలో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని 3 కిలోలు అధికంగా తూకం వేయడంతో సోమవారం సాయంత్రం రైతులు ఆందోళన చేపట్టారు. సంఘటన వద్ద ఉన్న రైతులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపట్నంలోని సొసైటీలో గోపతి తిరుపతి అనే రైతు వరి ధాన్యాన్ని విక్రయించేందుకు తీసుకువచ్చాడు. 40 కిలోల బస్తాలో 43 కిలోలు జోకడంతో దాన్ని గమనించిన తిరుపతి నిర్వాహకులను ప్రశ్నించాడు. అందుకు నిర్వాహకులు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో మరికొందరు రైతులకు సమాచారం అందించాడు. రైతులు సంఘటన స్థలం వద్దకు చేరుకొని ఆందోళన చేస్తూ సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. మార్కెటింగ్ శాఖ అధికారి సంఘటన స్థలం చేరుకొని రైతులతో మాట్లాడారు. ఇలాంటి సమస్య మరోసారి పునరావృతం కాకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోళ్ళు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

# పకడ్బందీగా పెద్దపల్లి పట్టణ పరిశుభ్రతకై చర్యలు

పెద్దపల్లి, ప్రభాతవార్త. పకడ్బందీగా పెద్దపల్లి పట్టణ పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణ, తడి, పొడి చెత్త వేరుగా సేకరించడం వంటి పలు అంశాలపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు!! ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త ప్రజలు వేరువేరుగా సేకరించి మున్సిపల్ వాహనాలకు అందించాల్సి ఉంటుంద ని కలెక్టర్ తెలిపారు. ప్రతి వార్డు పరిధిలో చెత్త అధికంగా ఉండే ప్రాంతాలు, లోతట్టు ప్రాంతా లు, డ్రైయిన్ సమస్యలపై వార్డు అధికారులకు పూర్తి పట్టు ఉండాలని అన్నారు. వార్డు అధికారులు ప్రతిరోజు ఉదయం ఫీల్డ్ లో అందుబాటులో ఉండి చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్ తరలింపు వంటి అంశాలను పరిశీలించాలని, ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేయడం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల సమావేశాలో కూడా తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన కల్పించాలని అన్నారు. పట్టణంలో ఎక్కడా డ్రైయిన్‌లలో ప్లాస్టిక్ బాటిల్స్, చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు. డ్రైయిన్‌లలో నీటి ప్రవాహం ఆటంకం ఉండకుండా చూసుకోవాలని అన్నారు. పారిశుధ్య వాహనాల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి పట్టణ పరిధిలో ఇక నుంచి మంగళవారం శుక్రవారం మాత్రమే పొడి చెత్త సేకరించడం జరుగుతుందని, మిగిలిన రోజులలో తడి చెత్త సేకరిస్తామని, ప్రజలు దీనిని గమనించి వేరు వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అందించాలని కలెక్టర్ తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో సహకరించే ప్రజలకు అవార్డులు అందిస్తామని అన్నారు. ప్రతి వారం వార్డ్ అధికారులు వారి పరిధిలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు చేసి అందిస్తున్న ఇండ్లను ఎంపిక చేసుకుని వారికి బహుమతులు అందించి సన్మానించాలని, మున్సిపాలిటీ సహకరిస్తున్న ఇండ్లకు స్వచ్ఛ హౌస్ స్టిక్కరింగ్ అంటించాలని కలెక్టర్ తెలిపారు. ఒక వార్డులో స్వచ్ఛ హౌస్ ఎన్ని ఉన్నాయనే దానిపై వార్డు అధికారుల పని తీరు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఒక రోజులోనే మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ఆరు నెలల పాటు కృషి చేస్తే ప్రజలలో నుంచి కూడా మార్పు సాధ్యమవుతుందని, రెగ్యులర్‌గా ప్రజలను ఫాలో అప్ చేయాలని అన్నారు. పట్టణం లో ఉన్న ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, చెత్తను పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. ఖాళీ స్థలాలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, అక్కడ చెత్త వేయవద్దని బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణం లో ఎక్కడైనా పారిశుధ్య నిర్వహణపై ప్రజల నుంచి మున్సిపాలిటీకి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని అన్నారు. మార్కెట్, జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు
## అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి..
### ప్రజావాణి ఫిర్యాదులు : జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయా సలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యా దులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 30 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్క రించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్,జివాకర్ రెడ్డి వివిధ జిల్లా అధికారులు,తహసీల్దర్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు

**-అదనపు కలెక్టర్ డి.వేణు**

**-ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

శరవేగంగా నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, పెద్ద కాల్వల, ములసాల గ్రామాల లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు!! చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రైతుల వద్ద నుంచి 438 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసి 304 కోట్ల చెల్లింపులు చేయడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు జిల్లాలో ఖచ్చితంగా 15 నుంచి 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని



అదనపు కలెక్టర్ సూచించారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శా!!ఖ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్తావరాన్ని ధ్వంసం చేసినఎస్సై రమేష్

**-10 లీటర్ల గుడుంబా పట్టివేత - ఒకరిపై కేసు**

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల లోని కొలనూరు గ్రామం లో గుడుంబా స్థావరంపై రైడ్ చేసి 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి పది లీటర్ల గుడుంబా ను పట్టుకొని దానిని తయారుచేసిన కొలనురు గ్రామస్తులైన గండికోట కనకయ్య అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ ఓదెల మండలంలోని గ్రామాలలో గుడుంబా తయారుచేసిన అమ్మిన కఠిన చర్యలు తప్పని అలాగే పేకాట, కోడి పందాలు ఆన్లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్, బహిరంగ ప్రదేశంలో జూదం, మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పొత్కపల్లి ఎస్ఐ నెంబర్ 8712656514, కు సమాచారం అందించాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించినారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఇట్టి రైడ్ లో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తో పాటు, ఏఎస్ఐ రత్నాకర్ కానిస్టేబుల్ రాజు రాజేందర్ అశోక్ లు పాల్గొన్నారు.

## వైద్యుడు కృష్ణమూర్తి మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ 22వ వార్డుకు చెందిన సీనియర్ పిల్లల వైద్యులైన కోటగిరి కృష్ణమూర్తి అనారోగ్యంతో మరణించగ వారి కుటుంబ సభ్యులను వారి స్వగృహం లో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ, ఆడవాల లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## పోలాండ్ లో కారు ఢీకొని మల్యాల యువకుడు మృతి

మల్యాల, ప్రభాతవార్త:



ఉపాధి కోసం పోలాండ్ దేశం వెళ్లిన యువకుడు అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన మల్యాల లో విషాదం నెలకొల్పింది, సోమవారం మల్యాలలో పలువురికి వచ్చిన సమాచారం మేరకు,,మల్యాల మండల కేంద్రానికి చెందిన పోన్నం మనోజ్ గౌడ్ ( 28) పొలాండ్‌లో సోమవారం ఉదయం నడుచు కుంటూ వెళుతుండగా వెనకాల నుండి అతివేగంగా వచ్చి కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు, సంఘటన జరిగిన వెంటనే మల్యాల కు సమాచారం చేరడంతో విషాదం నెలకొంది, బతుకు తెరువు కోసం ఐదు నెలల క్రితమే వెళ్లి మృత్యువాత పడడం కుటుంబ సభ్యులు రోధిస్తున్నారు,

## జగిత్యాలలో ఘోర రోడ్డు ప్రమాదం

**బైక్ ను ఢీకొట్టిన కారు-వ్యక్తితో పాటు చిన్నారి మృతి**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని హనుమాన్వడలో సోమవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పట్టణంలోని హనుమాన్ వాడ కు చెందిన పాదం మల్లేశం అతని సోదరుడు శేఖర్ కూతురు వితన్వికి(18 నెలలు) చాకెట్లు కొనివ్వడానికి తమ ఇంటి నుండి దుకాణానికి పల్సర్ బైక్ బయలుదేరగా అతివేగంగా వచ్చిన కారు బైకన్ను ఢీకొట్టడంతోవారిద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జగిత్యాల డిఎస్పీ రఘుచందర్, పట్టణ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ లు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించారు. మల్లేశం, వితన్వి మృతితో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి.

## లైంగిక వేధింపుల చట్టాల పట్ల ఒక రోజు వర్క్ షాప్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1, 2, 3, ఎఎల్‌పి, భూపాలపల్లి ఏరియాలకు చెందిన ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీల సభ్యుల కోసం ౹లైంగిక వేధింపుల చట్టాల పట్ల ఒక రోజు వర్క షాప్ నిర్వహించారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో నిమ్‌లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిఎం బి.వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. హిందూస్థాన్ అకాడమీ ఆఫ్ లా అడ్వకేట్ అండ్ పార్ట్నర్ ఎక్సటర్నల్ ఫాకల్టీ వి.పార్వతీ!!శ ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీల సభ్యులకు ఒక్కరోజు అవగాహన వర్క్ షాప్ నిర్వహించారు. ఇందులో మహిళలపై ౹లైంగిక వేధింపులకు సంబంధించిన చట్టాలపైనే వివరణ కమిటీ యొక్క విధులు బాధ్యతలు, విచారణ విధానాలు మొద్కలెన విషయాలపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఆర్జీ 2 ఏరియాలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీల పట్ల అవగాహన కలిగి ఉన్నారని, ఈ కార్యక్రమం ద్వారా చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండడం ద్వారా ఇంకా ఎక్కువ సమర్ధవంతంగా పనిచేయడానికి వీలవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, నిమ్ ఇన్‌చార్జ్ ఎస్‌డిఎం హుస్సైనీ, డీజీఎం సింటార్స్ విజయ్ కుమార్ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## అనారోగ్యంతో గ్రామపంచాయతీ కార్మికుడి మృతి

**ఆర్థిక సహాయం అందజేత**

చందుర్తి,మే 12: ప్రభాతవార్త:



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గత కొన్నేళ్లుగా డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎర్రం మురళి (54) సోమవారం మృతి చెందాడు, గత కొద్దిరోజులుగా మల్టీ పర్పస్ వర్కర్ గా విధులు నిర్వర్తిస్తున్న మురళి కుటుంబ సభ్యులకు గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎంపీడీవో ప్రదీప్ అందజేసి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కళాజ్యోతి, నాయకులు శ్రీనివాసరెడ్డి ,ఎర్రం శ్రీమన్నారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మన్నెంపల్లి వాసి మృతి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామనికి చెందిన సిరికొండ తిరుపతిరావు వయస్సు 59 అనే వ్యక్తి తన కొడుకు 2 నెలల క్రితం ఆన్లైన్ గేమ్ వల్ల మోసపోయి ఆత్మహత్య చేస్కోకొని మరణించడంతో తన కొడుకు చనిపోయాడు అనే మదన వేదనతో ఈ నెల 11న తన వ్యవసాయ బావి దగ్గరకి వెళ్లి పురుగుల మందు తాగి కొద్ది సమయం తర్వాత కుటుంబ సభ్యులకి ఫోన్ చేసి తెలుపగా వారు వచ్చి అతన్ని కరీంనగర్ లో ప్రైవేటు ఆసుపత్రి కి తరలించారు. పరిస్థితి విషమంగా ఉంటంతో హైదరాబాద్ లో ప్రైవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతూ సోమవారం చనిపోయినట్టు మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ యం డి ఎస్ ఐ వివేక్ తెలిపారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**ఆర్థిక ఇబ్బందులే కారణం**

**ఆత్మహత్యకు కారణమైన నలుగురిపై కేసు నమోదు**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ రూరల్ మండలం తీగలగుట్టపల్లికి చెందిన వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కరీంనగర్ రూరల్ పోలీసులు కథనం మేరకు... తీగలగుట్టపల్లిలో నివాసముమ్నోకినపల్లి శ్రీనివాస్(37) కిషన్ రావుపేట్ గ్రామం, వెల్గటూర్ మండలం, జగిత్యాల జిల్లాకు చెందినవాడు. ఒక సంవత్సరము నుండి తీగలగుట్టపల్లి లోని, ఇంటిలో కిరాయికి ఉంటూ ఆటో కన్సల్టెన్సీ నడుపుతూ ఉపాధి పొందుతున్నాడు. నిందితులు పులమళ్ళ యాదగిరి, భూపతి పాపయ్య, రెడ్డి రాజు, నగునూరు గోపిలతో కలిసి ఇసుక క్వారీతో పాటు హైదరాబాద్ లోని భూములలో పెట్టుబడులు పెట్టినాడని మృతుని భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. మృతుడికి ఇవ్వాల్సిన డబ్బులు పైన పేర్కొన్న నలుగురు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసినారని, మానసికముగా వేధించడంతోనే ఆ వేధింపులు తట్టుకోలేక, తన భర్త ఇంట్లో ఆదివారం రాత్రి సమయంలో తన బెడ్ రూమ్ లో బేడ్ షీట్ తో ఫ్యాన్ కు ఉరి వేసుకొని చనిపోయాడని తెలిపింది. మృతుని భార్య అంజలి ఇచ్చిన పిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి కేసు నమోదు చేసి, పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. మృతుని భార్య అంజలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## అక్రమ ఇసుక ట్రక్టర్ లు పట్టివేత

గంగాధర.. ప్రభాత వార్త:



గంగాధర మండలం వెంకటాయపెల్లి వాగు నుండి వెంకటయపెల్లి గ్రామానికి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక ను తరలి స్తున్న మూడు ట్రాక్టర్ లను సోమవారం ఉదయం వెంకటయపెల్లిలో పట్టు కోవడం జరిగింది. వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరిగింది. ఎస్ హెచ్ ఓ. స్వాతి తెలిపారు

# కేడీసీసీ బ్యాంకు సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

కోరుట్ల, ప్రభాతవార్త:





కేడీసీసీబీ బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కొండూరి రవీందర్ రావు అన్నారు. పట్టణంలోని కల్లూరు రోడ్డులో రూ.69 లక్షలతో నిర్మించిన కేడీసీసీ బ్యాంకు పట్టణ శాఖ నూతన భవనాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం జువ్వాడి నర్సింగ రావు తో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేడీసీసీ చైర్మన్ మాట్లాడుతూ సహకార బ్యాంకుల ద్వారా రైతులకు రుణాలను తక్కువ వడ్డీకి అందిస్తున్నామని తెలిపారు. ఆధునిక పద్ధతుల్లో పంటలు పండించడానికి అవసరమైన పరికరాలకు రుణాలు అందించనున్నట్లు చెప్పారు. సహకార బ్యాంకుల ద్వారా నిరుపేద విద్యార్థులకు కూడా రుణాలు అందిస్తామని చెప్పారు. కమర్షియల్ బ్యాంకులకు ధీటుగా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. కోరుట్ల కేడీసీసీ బ్యాంకు రూ.205 కోట్ల టర్నోవర్ సాధించిందని తెలిపారు. రైతుల అభివృద్దే ధ్యేయంగా రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసుకున్న సహకార సంఘాల అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని, రాష్ట్రంలోనే జిల్లా కేడీసీసీ బ్యాంకు రుణాల పంపిణీలో ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ జిల్లాలో సహకార సంఘాలు నిలదొక్కుకోవడానికి కొండూరి రవీందర్రావు కృషి అభినందనీయమన్నారు. జిల్లా కేడీసీసీ బ్యాంకు రూ.10 వేల కోట్ల టర్నోవర్ సాధించడంపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. కేడీసీసీ బ్యాంకు సేవలను రైతులు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రైతులు ప్రజలు కేడీసీసీ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని సూచించారు. సన్నవల్లకు రూపాయలు 500 బోనస్ తో పాటు వారికి మద్దతు ధర ఇస్తూ రైతులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అనంతరం కోరుట్ల మండలంలోని సర్పరాజుపల్లి, పైడిమడుగు, జోగిన్ పల్లి గ్రామల్లో ప్యాక్స్ వారి గోదాములను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, డిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ మున్వర్, కేడీసీసీ డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మె పోస్టర్ విడుదల

కోరుట్ల టౌన్,ప్రభాతవార్త:



ఏఐటియుసి జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 20న జరిగే దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు కార్మిక వర్గ శ్రేణుల్ని కోరారు. సోమవారం రోజున కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మె పోస్టర్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రెండుసార్లు వచ్చిన తర్వాత స్వాతంత్రం కు ముందు సాధించుకున్న 44 చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు కోడలుగా విభజించి వారికి అనుకూలంగా వివరిస్తున్నారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాల జీవోను మార్చి పెంపుదల చేసే విధానం అమలు చేయకుండా ఎనిమిది గంటలకు బదులు 12 గంటల విధానాన్ని ముందుకు తీసుకు వస్తుందన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంటాక్ట్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈపీఎఫ్ పథకం కింద రిటైర్మెంట్ అయిన కార్మికులకు కనీస పెన్షన్ రూ.9వేలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం అధికారానికి వచ్చిన తర్వాత 12 సార్లు జాతీయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా సమ్మెలు నిర్వహించడం జరిగిందన్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు కేంద్రంలో ఉన్నటువంటి జాతీయ యూనియన్లు ఐ ఎన్ టి యు సి ఏఐటీయూసీ సిఐటియు హెచ్ఎంఎస్ ఐఎఫ్టియు బిఆర్ టి య ఇతర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంఘాల ఫెడరేషన్లు అసోసియేషన్లు ఇచ్చిన పిలుపును దేశవ్యాప్తంగా కార్మిక వర్గం విజయవంతం చేయాలని కోరారు . ఈ సమ్మెలో మున్సిపల్ కార్మికులతో పాటు ఆశ, అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, హమాలి కార్మికులు, కోరుట్ల మెట్టుపల్లి, డివిజన్లతో పాటు జిల్లా కేంద్రంలో జరిగే సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర జలకడుగు సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాల సమన్వయ కమిటీ ఏర్పాటు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని ఐబి గెస్ట్ హౌస్ లో తెలంగాణ రాష్ట్ర జలకడుగు సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాల సమన్వయ కమిటీ ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర జలకడుగు సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా చెరుకు సమ్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కట్కూరి కాళీ, జమ్మిండ్ల రాజు కరీంనగర్ ప్రధాన కార్యదర్శిగా జల్లి యేసు, మజ్జిగ వెంకటేష్, మహిళ విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలిగా జిల్లా పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా గుర్రపు పోనమ్మ, ప్రధాన కార్యదర్శిగా దొంతి మంగ, రాష్ట్ర యూత్ విభాగం అధ్యక్షునిగా మామిడి బ్రహ్మయ్య, ఉపాధ్యక్షుడిగా అగ్గుల్లా వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా విష్ణు, సత్యనారాయణ, కార్యదర్శిగా వీరభద్ర శేఖర్, కోశాధికారిగా జమీన్ల మహేష్ లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో వరంగల్ నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్, హైదరాబాద్ జల కడుగు సంక్షేమ సభ్యులు పాల్గొన్నారు.

## స్వామివారి కల్యాణంలో పాల్గొన్న మనోహర్ రెడ్డి

కథలాపూర్, ప్రభాతవార్త:



కథలాపూర్ మండలం దుంపేట్ గ్రామంలో సోమవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జాతర కళ్యాణ మహోత్సవంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి స్వామివారి నీ దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు . ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి సభ్యులు ఏనుగు మనోహర్ రెడ్డి ని సాల్వతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండారపు సౌజన్య గంగాధర్, కోఆప్షన్ సభ్యులు ఎం డి రఫీ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జెల్లా వేణుగోపాల్, వి డి సి సభ్యులు అంబటి జలందర్,తీగేలా నరేష్, ఊడుగుల ఓంకార్, చెదలు నగేష్, మిట్ట పెల్లి శ్రీనివాస్, కాసారపు జలందర్, శ్యామ్ , వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.




## దేవత కళ్యాణ మహోత్సవల లో పాల్గొన్న ప్రభుత్వ విప్

కథలాపూర్, ప్రభాతవార్త:



కథలాపూర్ మండలం దుంపేట గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ వారి, తండ్రియాల గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ కు ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆ స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూంద్ర నారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయతి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్, ఎన్నారై దేవ్ యాదవ్, నాయకులు కట్ట శంకర్, వేగ్యారపు శ్రీహరి, చారి, జవ్వాజి రవి తదితరులు పాల్గొన్నారు.చీ

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ లక్ష్మీనరసింహారావు

కథలాపూర్, ప్రభాతవార్త:



దుంపేట గ్రామంలోమాజీ ఎంపీటీసీ మల్యాల రమేష్ సోదరుడు మల్యాల శేఖర్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి ,సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ గండ్రకిరణ్ రావు, మండల మాజీ ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు బొడ్డు బాలు, మాజీ ఎంపీటీసిలు మామిడిపెల్లి రవి, దొప్పాల హైమావతి జలందర్, మాజీ సర్పంచ్ జావిడి ప్రతాప్, వంగరి రవీందర్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎం.డి రఫీ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జెల్ల వేణుగోపాల్, వి డి సి సభ్యులు తక్కురి రాజ రెడ్డి,తీగేలా రవి, అంబటి జలందర్, తీగేలా నరేష్, ముస్కర్ కిరణ్, మహేందర్, రాజ్ కుమార్, ఊడుగుల ఓంకార్, తదితరులు ఉన్నారు.

## పీజీ ఫలితాలలో రామకృష్ణ విద్యార్థుల విజయకేతనం

కోరుట్ల, ప్రభాతవార్త :

శాతవాహన యూనివర్సిటీ విడుదల చేసిన పీజీ మొదటి, మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు.నసీమా భాను ఎం కామ్ సి ఎ మూడవ సెమిస్టర్ లో 7.74 జీపీఏ, చింతకింది చందన 7.73 జి పి ఏ, తోడేటి రచన ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ మూడవ సెమిస్టర్ లో 7.05 జీపీఏ, మండపల్లి ఉమారాణి 7.03 జీపీఏ ,హజ్రా ఫిర్దౌస్ ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ మొదటి సెమిస్టర్ లో 7.82 జిపిఏ, వేముల రచన 7.62 జిపిఏ, ఎం కామ్ కంప్యూటర్స్ మొదటి సెమిస్టర్ లో మాలెపు మోనిక 6.74 జిపిఏ, బండి కావ్య శ్రీ 6.72 జిపిఏ సాధించి యూనివర్సిటీలోనే అగ్రస్థానంలో నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ ,డైరెక్టర్లు గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం అభినందించారు.

# విద్యార్థుల, యాజమాన్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదు

## -జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



ప్రయివేట్ డిగ్రీ కళాశాల విద్యార్థులు, యాజమాన్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదని జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. డిగ్రీ విద్యార్థులు, యాజమాన్యం సమస్యలు దృష్టిలో ఉంచుకొని వాటి పరిష్కారం చేయాలనీ కోరుతూ బీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరెట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ బీ ఎస్ లత ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ శాతావాహన యూనివర్సిటీ పరిధిలో విద్యార్థులు, యాజమాన్యం తీవ్రంగా ఇబ్బందులు ఎదురుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. కళాశాల కు సంబంధించిన 6వ సెమిస్టరు పరీక్షల నిర్వహణపై తీవ్ర గందరగోళం ఏర్పడిందన్నారు. ఈ నెల 14 నుంచి పరీక్షల షెడ్యూల్ విడుదల చేయడం, నేటికీ హాల్ టికెట్ లు రాక ఇబ్బందులు ఎదుర్కోవడంతో విద్యార్థులు ఒత్తిడికి గురవుతు న్నారన్నారు. యూనివర్సిటి వైస్ ఛాన్స్ లర్ మొండి ప్రవర్తన కారణంగా ఇలాంటి పరిస్థితి ఏర్పడిందనే ప్రచారం సాగుతుందన్నారు. ఇలాంటి వైఖరి సరికాదని, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకోని పోయి పరిష్కారం కోసం ప్రయత్నం చేయడంలో వైస్ ఛాన్స్ లర్ విఫలం అయ్యారని ఆరోపించారు. ప్రభుత్వం సైతం మొండి వైఖరి విధానం కాకుండా విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం కు పెండింగ్ బిల్లులు చెల్లించడం తో పాటు, విద్యార్థుల పరీక్ష ల నిర్వహణపై పునః పరిశీలన చెయ్యాలని కోరారు. ప్రభుత్వం, యూనివార్సిటీ అధికారులు తమ పంతం నెగ్గించుకునేందుకు యాజమాన్యం లను బెదిరించడం, విద్యార్థులని ఒత్తిళ్లకు గురి చేయడం సరికాదన్నారు. యాజమాన్యం, విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉండి, ప్రభుత్వం పై పోరాటానికి సిద్ధంగా ఉంటామని వసంత స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యల పట్ల స్పందించిన జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ తో ఫోన్ లో మాట్లాడగ, ప్రభుత్వం నిర్ణయం అని దీనికి యూనివర్సిటీ తరుపున చేసేది ఏమి లేదని పేర్కొన్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేయాలనీ వసంత విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మహేష్ అర్బన్ మండల అధ్యక్షుడు తుమ్మ గంగాధర్ రాయకల్ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ కో ఆర్డినేటర్ శ్రీధర్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రావు చింత గంగాధర్ రిజ్వాన్ హరీష్ ప్రణయ్ ప్రతాప్ భగవాన్ సాయి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### ఎఐయూటిసి నాయకులు టి. సమయ్య

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఈ నెల 20న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలనీ ఎఐయూటిసీ రాష్ట్ర నాయకులు సమ్మయ్య కోరారు. సోమవారం జగిత్యాల లో సమ్మె పోస్టర్ ను నాయకులతో కలిసి సమ్మయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటియూసి నాయకులు సమయ్య మాట్లాడుతూ 4 లేబర్ కోడ్ లను రద్దు చేసి, 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మే 20న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె లో అసంఘటిత, సంఘటిత రంగం కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టీ యూ సి జిల్లా కార్యదర్శి ఎం డీ. ముక్రమ్, సాయిశ్వరి, వెన్న మహేష్, ఎం. కిరణ్, సుమలత, వనిత, మమత, ఏ ఐవై ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సల్యులు బోనగిరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యను పరిష్కరించిన మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి



రాయికల్, ప్రభాతవార్త:

రాయికల్ మండలం కేంద్రంలోని 3 వార్డు తుర్కాశినగర్ లో పైపు లైన్ సరిగా లేక వార్డులోని ప్రజలకి తాగు నీరు అందటంలేదు . ఆ సమస్యని స్థానికులు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో సోమవారం వాటర్ ట్యాంక్ పైపు లైన్ పరిశీలించారు. పైపు లైన్ సరిచేయించి సమస్యను పరిష్కరించారు . అనంతరం జీవన్ రెడ్డి స్థానికులతో మాట్లాడుతూ అదే కాలనిలో ఉన్న మరో ట్యాంక్ కూడా క్లీన్ చేయించి దానిని కూడా ఉపయోగంలోకి తీసుకువస్తాను అని అన్నారు. రోజులతరపడి ఉన్న సమస్యను పరిష్కరించటంతో జీవన్ రెడ్డి కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపి రాజిరెడ్డి , కొయ్యడి మైపాల్ , అశోక్ , శివ , దివాకర్ , గోరేమియ్యా , కాసిం , ఇబ్రహీం , ఇమామ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నాన్న వచ్చేయి లఘు చిత్రం ను ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి రాము

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:



కృష్ణ చైతన్య ట్యూన్స్ యు ట్యూబ్ చానెల్ వారు నిర్మించిన అక్కినపెల్లి సతీష్ దర్శకత్వం వహించిన “నాన్న వచ్చేయి“లఘు చిత్రం యొక్క పోస్టర్ ను మరియు చిత్రాన్ని జిల్లా విద్యాధికారి కె.రాము సోమవారం విడుదల చేశారు .ఆటల కోసం చదువును, చదువు కోసం ఆటలను నిర్లక్ష్యం చేయకూడదు పిల్లలకు ఆటలు చదువు రెండు ముఖ్యం అనేది ఈ షార్ట్ ఫిలిం ఉద్దేశ్యం. ఈ షార్ట్ ఫిలిం ప్రాథమిక పాఠశాల ఆలూరు మండల రాయికల్ విద్యార్థులు నటించగా ఆ పాఠశాల నందు చిత్రీకరించారు ఈ కార్యక్రమంలో లో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా,అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ రావు మరియు అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా నర్సుల దినోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని మోతెవాడ అర్బన్ హెల్త్ సెంటర్ లో సోమవారం నర్సుల దినోత్సవాన్ని వైద్య సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి లక్ష్మణ్ నర్స్ లతో ఆసుపత్రిలో కేక్ కట్ చేయించి వైద్య సిబ్బందికీ తినిపించి సెలబ్రేట్ చేశారు. కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్స్ సృజన్ కుమార్, సంఘశీల, సిఓ మధుకర్, దివ్యభారతి, సురేష్ నాయక్, ఏఎన్ఎం లు మాదేశి శిరీషా, పద్మ, జ్యోతి, నాగరాణి, ఉజ్వల, భారతి, రాధిక, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాలబ్యూరో, ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా, సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారుల తో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# సీనియర్ సిటీజేన్స్ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

జగిత్యాలటౌన్, ప్రభాతవార్త:



గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రోగులను అమ్మలా, సోదరిలా ఆదు కుంటూ ఆరోగ్య వారథులు గా నర్సులు సేవలం దిస్తున్నారని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మాతా శిశు కేంద్రం ప్రధాన ఆసుపత్రిలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్,ఆర్ ఎం పి ,పి ఎం పి అసోసియేషన్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగాసూపరెండేంట్ డాక్టర్ సుమన్,చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ పి.కళావతి ,డిప్యూటీ నర్సింగ్ ఆఫీసర్ ఏ.విజయమ్మ,చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ లు కే.కమల,బి.అనిత, సుభాషిణి లను,ఇన్ఫెక్షన్ కంట్రోల్ ప్రోగ్రాం మేల్ నర్సులు దరున్ సింగ్ ,శివ కుమార్ లను ఉత్తమ సేవా పురస్కారాలను సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్,సామాజిక సేవకుడు జి.రాజా గోపాల్ చారి లు అందజేసి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ నర్సింగ్ సిబ్బంది వేతనాలు కొత్త పీ ఆర్.సి.లో 50 శాతం ఫిట్మెంట్ తో స్థిరీకరణ చేయాలని, నర్సింగ్ ఆఫీసర్లకు పదోన్నతులు కల్పించాలని, రిస్క్,తదితర భత్యాలు పెంచాలని పీ ఆర్.సి.చైర్మన్ ను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో హరి ఆశోక్ కుమార్, రాజగోపాల్ చారి,గౌరిశెట్టి విశ్వనాథం, వెల్మల ప్రకాశ్ రావు,డాక్టర్లు,నర్సింగ్ అధికారులు, మెడికల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సి సి రోడ్డు మంజూరుకు కోసం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామంలో ఎల్లమ్మ గుడి సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఎల్లమ్మ గుడిలో వంటశాలకు షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గౌడ కులస్తులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న కాటమయ్య రక్షణ కిట్లను అందజేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సీసీ రోడ్డు వంటశాల కు నిధుల మంజూరు తో పాటు కాటమయ్య కి ను పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు .వీరి వెంట నాయకులు మల్లారెడ్డి, వెంకటేశ్వరరావు ,నరేష్ గౌడ్, గంగాధర్ గౌడ్ ,మహేష్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై అధికారులు అందుబాటులో ఉండాలి

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

మెట్ పల్లి,ప్రభాతవార్త: మెటుపల్లి డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలని, విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ వినియోగ దారులకు,రైతులకు అందుబాటులో ఉండాలని కోరుట్ల ఎమ్మెల్యే డచ్4కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ సమావేశమందిరంలో డివిజన్ స్థాయి విద్యుత్ అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు, ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా, నాణ్యమైన విద్యుత్ అందించాలని, విద్యుత్ లోడును బట్టి ట్రాన్స్ఫా ర్మర్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే గ్రామాల్లోని విద్యుత్ సమస్యలను రైతులు, నాయకులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ వినియోగం పెరుగుతున్న దృష్ట్యా, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి ముందస్తుగా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. వచ్చే వర్షాకాలంలో ఈదురు గాలుల వల్ల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఇప్పటివరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ అధి కారులు సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఈకార్యక్రమంలో డీఈ గంగారం, ఏడీఈ మనోహర్, ఏఈలు జక్కుల అమరేందర్, రవి, వినీత్, సతీష్, సంతోష్, ప్రదీష్, శివకుమార్, మాజీ ఎంపిపి మారు సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# హోటళ్లలో పరిశుభ్రత పాటించకుంటే భారీ జరిమానా తప్పదు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త : పట్టణంలోని హోటళ్లలో, టిఫిన్ సెంటర్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లపై మున్సిపల్ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పరిశు భ్రత పాటించని ఆహార పదార్థాల దుకాణాలపై చర్యలు తప్పు అని కమిషనర్ మోహన్ హెచ్చరించారు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగిస్తున్న వాటిని స్వాధీన పరుచుకొని 1500 రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడాలని సంబంధిత యాజమాన్యులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించి జూటు బ్యాగులు వాడాలని తెలిపారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు పరిశుభ్రత పాటించాలని ఏరోజు కారోజు మటన్, చికెన్, ఫ్రెష్ గా వండి కస్టమర్లకు అందించాలని సూచించారు ఫ్రిడ్జ్ లో పెట్టి మరుసటి రోజు వండి ఇవ్వరాదని అలాంటిది మా దృష్టికి వస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. దుకాణ యాజమాన్యాలందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది అని ఆయన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, పున్నం నాయక్, ప్రశాంత్, మహిపాల్ పాల్గొన్నారు..



# మెట్‌పల్లి వర్కింగ్ జర్నలిస్ట్ కార్యవర్గం ఎన్నిక

మెట్‌పల్లి టౌన్,ప్రభాతవార్త:



మెటుపల్లి ప్రెస్ క్లబ్ వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్ష, కార్యవర్గాన్ని సోమవారం పట్టణంలో సభ్యులు సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్య క్షుడిగా నాంపల్లి నమ్మాద్రి (ఆంధ్రజ్యోతి మండల్ రిపోర్టర్), ఉపాధ్యక్షుడిగా పుల్ల శ్రీనివాస్ (10టీవీ), ప్రధాన కార్య దర్శిగా మెన్నేని వేణు రావు,(నమస్తే తెలంగాణ టౌన్), సంయుక్త కార్యదర్శి బిజ్జారపు నవీన్(వార్త ఆర్సీ ఇంచార్జి), కోశాధికారిగా ముదాం శ్రీనివాస్(జీ తెలుగు), గౌరవ సలహాదారులు అల్లాల శంకర్, సౌకత్ అలీ, కోరుకంటి విజయ్, కార్యనిర్వహణ సభ్యుడు అనుపురం సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షుడు సౌడాల కమలాకర్ తెలిపారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. సభ్యులు అందరి సహకారంతో ప్రెస్ క్లబ్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యులు అరిసె రాజేష్, ఎనుగందుల గోపి గౌడ్, అల్లె సంతోష్, గొల్లమడ స్వరూప్ కుమార్, రాచమల్ల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంసెట్‌లో మెరిసిన విద్యా కుసుమాలు

ముత్తారం, ప్రభాతవార్త.





ఎంసెట్ ఫలితాల్లో ముత్తారం మండ లంలోని దరియా పూర్ మోడల్ స్కూ ల్‌కు చెందిన విద్యార్థి నీలు అత్యుత్తమ ర్యాంక్ సాధించారు. బైపిసి విభాగంలో అంజలి 20,984వ ర్యాంక్, సాయి హర్షి ణి 26,376వ ర్యాంక్ సాధించారు. అదే విధంగా ఎంపిసి విభాగంలో గుత్త అశ్విత 22,246వ ర్యాంక్, కీర్తన 28,788వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను దరియా పూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# నూతన సబ్ స్టేషన్లను మంజూరు చేయండి

**- ఉప ముఖ్యమంత్రికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వినతి**

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో, తిప్పాపూర్‌లో నూతన 33/11 కెవి సబ్ స్టేషన్‌లను మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరారు. సోమవారం హైదరాబాద్‌లో వారిని కలిసి వినతి అందజేశారు. నూతన 33/11 కెవి సబ్ స్టేషన్లు మంజూరు చేయడం వల్ల పట్టణ పరిధిలోని ప్రజలకు, తిప్పాపూర్ పరిధిలోని రైతులకు, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవాలయంలో భక్తుల రద్దీ ఎక్కువ అవుతున్న నేపథ్యంలో వసతి గదులకు, రాజన్న ఆలయంలో నిర్వహించే కల్యాణం, వివిధ వేడుకల్లో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం, లో ఓల్టేజీ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు వీలుగా ఉంటుందని తెలిపారు. అలాగే ఇటీవల నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో 10 సబ్ స్టేషన్‌లను మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే పలు సబ్ స్టేషన్‌ల టెండర్ ప్రక్రియ పూర్తయిందని, శంకుస్థాపనకు ఆహ్వానించగా, ఉప ముఖ్యమంత్రి సాను కూలంగా స్పందించారని తెలిపారు.

# రైతులకు అవగాహన సదస్సు

ముత్తారం, ప్రభాతవార్త. ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం పేరిట సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో శాస్త్రవేత్తలు రైతుల పలు సందేహాలు నివృత్తి చేస్తూ, సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం కూనారం డాక్టర్ శ్రీధర్ సిద్ధి, తెలంగాణ సీడ్స్ కరీంనగర్ ఆర్ఎం విష్ణు వర్ధన్, జిల్లా వ్యవసాయాధికారి ఆది రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, ఎంపిడిఓ సురేష్, హార్టికల్చర్ అధికారి జ్యోతి, మండల వ్యవసాయాధికారి అనూష, ఎఈఓలు మనీషా, హారిక, శ్రీలేఖ, ఎపిఎం పద్మ తదితరులున్నారు.



# మెట్‌పల్లి వార్త



## పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను సన్మానించిన సుజిత్‌రావు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



మెట్టుపల్లి అసిస్టెంట్ సెషన్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన చర్లపల్లి ఆనంద్ గౌడ్ ను ఘనంగా సన్మానించిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్‌రావు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు అందు బాటులో ఉండి న్యాయపరమైన సేవలు అందించాలని ఆనంద్ గౌడ్ ను సూచించారు వారితో పాటు సీనియర్ న్యాయవాదులు ఓజ్జల శ్రీనివాస్, మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతి, కల్లెడ గంగాధర్, బైండ్ల శ్రీకాంత్, పరశురాం, మొగిలి రాజేందర్ తదితరులు ఉన్నారు

## సర్వాయి పాపన్న విగ్రహా ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని డబ్బా గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా జరిగేలా చూస్తామన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలని అన్నారు. విగ్రహ దాత చర్లపల్లి అనిల్ దీప్ ను అభినందించారు, ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం రాష్ట్ర నాయకులు మల్లేశం గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రశేఖర్ గౌడ్, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న మండల అధ్యక్షుడు నేరెళ్ల సుభాష్ గౌడ్, మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ బుస రాజేశ్వర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జన శంకర్, కాంగ్రెస్ నాయకులు దేశెట్టి జీవన్, తేలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోధూర్‌లో ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త : మండలంలోని గోధూరు గ్రామంలో కళాశక్తి గోధూరు వారి ఆధ్వర్యంలో గ్రామంలోని ఉన్నత పాఠశాలలో గల బుద్ధ విగ్రహానికి పూలమాలలు వేసి, మిఠాయిలు పంచి ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, సినీ నటులు గోధూరు మురళి, మాజీ ఎంపీపీ, జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి, విడిసి అధ్యక్షులు ఎడపల్లి స్వామి, మెటుపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్, బండి రాజేష్, బూరం నారాయణ, తెలుకంటి గంగాధర్, కాంప్లెక్స్ స్కూల్ సమ్మర్ క్యాంప్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యా ర్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా గరుడ సేవ మహోత్సవం

## పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీ నూతన పూరి వేణుగోపాల స్వామి గరుడసేవ మహోత్సవం సోమవారము అంగరంగ వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయం నుండి బయల్దేరిన స్వామివారిని ప్రజల దర్శనార్థం గరుడసేవపై పురవీధుల గుండా ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మంగళహారతులు కట్న కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గరుడ సేవ మరుసటి రోజైనా మంగళవారము ఉదయము స్వామివారి రథోత్సవం జరగనుంది. గరుడ సేవ మహోత్సవం పురస్కరించుకొని



అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామంలో జాతర సందడి నెలకొని ఉంది. రథోత్సవానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ చైర్మన్ నాగపురి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు చేస్తున్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే గ్రీవెన్స్ డే

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ బి గితే మహేష్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు . ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన పోస్టర్లు , కరపత్రాలను సోమవారం సి ఐ టి యు జిల్లా కార్యదర్శి కోడం రమణ సిరిసిల్ల మున్సిపల్ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ గారు మాట్లాడుతూ కార్మిక చట్టాల , హక్కుల పరిరక్షణ కోసం మే 20 న దేశవ్యాప్తంగా జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సిరిసిల్ల మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని విజయవంతం



చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సుల్తాన్ నర్సయ్య , కార్యదర్శి కాసారపు శంకర్ నాయకులు ఏల్పుల బాలయ్య , దేవరాజు , మల్లేశం , రాజయ్య , నరేష్ , అర్జున్ , మమత , లచ్చవ్వ , ఉమ , రమ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

# మే 20న జరిగే సమ్మెకు కార్మికులు కదలి రావాలి

*.ప్రభాతవార్త, ముస్తాబాద్*



కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని సిఐటియు ముస్తాబాద్ మండల అధ్యక్షుడు లోకిని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన పోస్టర్లు , కరపత్రాలను సోమవారం సి ఐ టి యు ముస్తాబాద్ మండల అధ్యక్షుడు లోకిని శ్రీనివాస్ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు లోకిని శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మిక చట్టాల , హక్కుల పరిరక్షణ కోసం మే 20 న దేశవ్యాప్తంగా జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ముస్తాబాద్ మండల కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ సిఐటియు అధ్యక్షుడు లోపిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొల్లాటి బాబు, ప్రధాన కార్యదర్శి లచ్చి గారి రమేష్, బడుగు బిక్షపతి, కోమట పోచయ్య, రాజు, దేవరాజు, శ్రీను, సుధాకర్, బాబాయ్, రేణుక వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కార్మికులు పాల్గొన్నారు.

# వరిధాన్యం తరలింపుకు ట్రాక్టర్లకు అనుమతి ఇవ్వాలి

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త.*



ధాన్యం తరలింపుకు స్థానిక ట్రాక్టర్ లకు అనుమతులు ఇవ్వాలని బిజెపి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ స్వామి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రవాణా సరిగా లేక వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయి, మిల్లులకు తరలించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఇటీవల రహీంఖాన్ పేట గ్రామంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు సమస్య విన్నవించిన ఇప్పటి వరకు ఎలాంటి పరిష్కారం చూపలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేసిన అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుందని అన్నారు. మరో పది రోజుల్లో రోహిణి కార్తె ప్రారంభం అవుతుందని, పంట ఇంకా కల్లాల్లోనే ఉందని అన్నారు. లారీల కొరత ఉండటంతో ట్రాక్టర్లలో ధాన్యం బస్తాలు మిల్లులకు తరలించడానికి అధికారులు అనుమతి ఇవ్వాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని ధాన్యం తరలింపుకు అధికారులకు ఆదేశాలు జారీ చేయాలనీ, లేని పక్షములో కలెక్టరేట్ ముట్టడిస్తామని సూచించారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త.*

ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను ఆదివారం రాత్రి పట్టుకున్నట్లు ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. తిప్పాపూర్ గ్రామం శివారులో గల బిక్క వాగు నుండి అదే గ్రామానికి చెందిన శ్రీహరి అక్రమంగా ఇసుకను తరలించడానికి సిద్ధంగా ఉన్నాడన్న సమాచారం తెలుసుకున్న పోలీసులు ప్రాంతానికి వెళ్లే సరికి అక్కడి నుండి పారిపోగా, ట్రాక్టర్ ను స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. ఇసుకతో ఉన్న ట్రాక్టర్ ను స్టేషన్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీహరి పరారీ లో ఉన్నాడన్నారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ హెచ్చరించారు.

# సిరిసిల్ల వార్త



# అంగరంగ వైభవంగా వేణుగోపాలస్వామి కళ్యాణం

*.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..*



తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కనుల పండువగ జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకు, గ్రామస్తులకు శ్రీరామ ట్రాక్టర్ అసోసియేషన్ వారు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సేన అంటే భయం ఎందుకు

## .గ్రామ, గ్రామాన కేటీఆర్ సేనాను బలోపేతం చేస్తాం

*..తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేటీఆర్ సేన నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు నందగిరి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ కేటీఆర్ సేన అంటే భయం ఎందుకని కాంగ్రెస్ నేతలను ప్రశ్నించారు. కేటీఆర్ సిరిసిల్లలో ఐదుసార్లు గెలిచి దేశ రాజకీయాల్లో యూత్ ఐకాన్ గా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలు, ఫ్రీ బస్, రైతు రుణ మాఫీ లో ప్రభుత్వం దారుణంగా ఫెయిల్ అయిందని అన్నారు. రాజీవ్ యువ వికాసానికి సిబిల్ స్కోర్ పెట్టి తప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నారు తెలిపారు. కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ పై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. సిరిసిల్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి గొప్ప నాయకుడు కేటీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన మండల అధ్యక్షులు నందగిరి భాస్కర్ గౌడ్, ఉపాధ్యక్షులు మామిడాల విజయ్, రేగుల రాజు, ప్రధాన కార్యదర్శి తౌటి శివ, మండల ఇంచార్జ్ మామిడాల ఉమా శంకర్, సోషల్ మీడియా అధ్యక్షులు విన్ను బాబు, సోషల్ మీడియా ఉపాధ్యక్షులు, బోట్కు అజయ్, కేటీఆర్ సేన గ్రామ శాఖ అధ్యక్షుడు బాలసాని వెంకటేష్, ఉపాధ్యక్షులు బోను గాని మహిపాల్, కార్యదర్శి మిడిదొడ్డి శ్రీకాంత్తదితరులు పాల్గొన్నారు. .

# ఘనంగా వేణుగోపాల స్వామి రథోత్సవం

*.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

.తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల లో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా అశ్వ వాహనం, గ్రామ సేవ, హోమ బలిహరణ తీర్ధ గోష్టి, ప్రసాద వితరణ, గజవాహనం, రథోత్సవ ఊరేగింపు కార్యక్రమాలు భక్తుల మధ్య కన్నుల పండువగ జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆడబిడ్డలకు ఇచ్చిన తులం బంగారం వాగ్దానం నిలబెట్టుకోరా...!?

### -- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని ప్రభుత్వం నిలబెట్టుకోరా అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ఆడపిల్లలకు పెళ్లి సమయంలో కళ్యాణ లక్ష్మి పథకం కింద మాజీ సీఎం కేసీఆర్ లక్ష రూపాయలు ఇచ్చేవారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తులం బంగారం ఇస్తామని చెప్పారని అన్నారు. అధికారంలోకి వచ్చి 17 నెలల అయినప్పటికి ఇప్పటి వరకు ఆడపిల్లలకు వీస మెత్తు బంగారం కూడా ఇవ్వకపోవడం దారుణం అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోకపోవడం దారుణమని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక మండలానికి చెందిన పలు కళ్యాణ లక్ష్మి దరఖాస్తులను ప్రభుత్వానికి పంపిస్తున్నానని, వీరికైనా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని ఆయన కోరారు.

## జవానులకు మద్దతుగా ఆంజనేయ స్వాముల ర్యాలీ

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన ఆర్మీ జవానులకు సంఘీభావంగా సోమవారం హుజురాబాద్ పట్టణంలో



ఆంజనేయ స్వాములు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద మృతి చెందిన జవాన్ నాయక్ కు పాలాభిషేకం జరిపారు. పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ఆంజనేయ స్వామి మాల ధారులు భక్తులు మూడు రంగుల జెండాను చేతబట్టి ఆర్మీ జవాన్లకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద జవాన్లకు మద్దతుగా నినాదాలు చేశారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు వదిలిన నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ మాలధారణ భక్తులు రమేష్, బండి రాజశేఖర్, రామకృష్ణ, నందు, సత్యం, సంపత్, టి. హరి ప్రసాద్, వీరన్న, రాజేశ్వర్, వెంకటేష్, సంజీవరెడ్డి, రాజు, అజయ్, సచిన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## జగ్గారెడ్డి వ్యాఖ్యలపై బిజెపి నిరసన

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, జగ్గారెడ్డి మతిస్థిమితం కోల్పోయినట్లు వ్యవహరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెప్పు కోసం ఈటెల రాజేందర్ పై అసభ్య వ్యాఖ్యలు చేస్తున్నాడని మండిపడ్డారు. ఈటలకు బిజెపి ఏమీ చేయలేదని జగ్గారెడ్డి మాట్లాడడం అవివేకమని అన్నారు. బిజెపి నాయకులు జగ్గారెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఈటల రాజేందర్ కు జాతీయ పార్టీ కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే పార్టీ సంప్రదాయాన్ని కాదని రెండు చోట్ల పోటీ చేసే అవకాశం కల్పించిందని, ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇచ్చి ప్రోత్సహించిందని తెలిపారు. రెడ్డి అనే అహంకారంతో బిసి సామాజికవర్గానికి చెందిన ఈటలపై దుర్భాషలాడుతున్న జగ్గారెడ్డి తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని నేతలు తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఈ నిరసన కార్యక్రమంలో కమలాపూర్ బిజెపి మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్, జిల్లా నాయకులు తుమ్మ శోభన్ బాబు, బండి కోటేశ్వర, మాజీ ప్రజా ప్రతినిధులు వలిగే సాంబరావు, ఇనుగాల రత్నాకర్, మోటం రమేష్ బాబు, మండల నాయకులు వరికోలు రాజేందర్, చేరిపెల్లి రతన్ కుమార్, బోయిన సుభాష్, జేరిపోతుల రమేష్ శనిగరపు సంపత్, ఒస్కుల రత్నం, ఆనందం, రావుల ఆకాష్, పోలోజు రాజేశం, గుర్రం సురేష్, మేడిపల్లి బిక్షపతి, పబ్బు సాంబయ్య, బిజెపి జగ్గారెడ్డి తన మాటలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.



## అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన అన్నదాత నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### సిపిఎం మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

గత కొంత కాలంగా కురిసిన అకాల వర్షాలతో అన్నదాత తీవ్రంగా నష్టపోయాడని సిపిఎం మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్ అన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పెద్దపల్లి కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ వేణుకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, తడిసిన ప్రతి ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఐకెపి సెంటర్లలో నిలువ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు వడ్ల పైన కప్పుకోవడానికి కవర్లు పంపిణీ చేయాలని, వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, వడ్ల కొనుగోలుకు హమాలీలను ఎక్కువ మందిని ఏర్పాటు చేసి వడ్ల కొనుగోలు త్వరగా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, రైతులకు నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బూడిద గణేష్, మొదుంపల్లి శ్రావణ్, మంథని అశోక్, రాజేందర్ తదితరులున్నారు.

## 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

ఈ నెల 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తుందని, ఈ నెల 5 నుంచి మీ సేవా కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందవచ్చని, ఈనెల 17 లోపు ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మీసేవ కేంద్రాల్లోని సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఇంటర్‌లో గణితంలో 60 శాతం మార్పులు సాధించిన వారు, ఐటిఐ డ్రాఫ్ట్స్ మెన్(సివిల్) , డిప్లమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడిరచారు. ఎంపికైన అభ్యర్థులకు 50 పని దినాలలో శిక్షణ ఇస్తామని, శిక్షణ కోసం ఓసి అభ్యర్థులు పదివేల రూపాయలు బీసీ అభ్యర్థులు 5,000 రూపాయలు ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 2,500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, మరిన్ని వివరాలకు 9849081489, 7032634404, 9441947339 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో సోమవారం రోజున శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం నిర్వహించారు. స్వామి వారిని వీధుల నుండి రథంలో ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, మాజీ ఉప సర్పంచ్ కొత్త మల్లేష్, కామరాజు, కొమ్మ భూమయ్య, దిడ్డి శ్రీనివాస్, దిడ్డి శంకయ్య, రెడ్డిమల్ల నగేష్, కొట్టే తిరుపతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## హోంగార్డ్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సిపి

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సోమవారం హోంగార్డ్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన



కార్యాలయంలోని వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని, ఎప్పటికప్పుడు వాటిని నవీకరిస్తూ ఉండాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే, ఇతర శాఖల్లో ఉన్న హోంగార్డుల వివరాలను కూడా ఆయన తెలుసుకున్నారు. వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డుల పనితీరుపై ఆరా తీశారు. వారు మరింత అంకితభావంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షి ంచారు.

## డాక్టర్ కృష్ణమూర్తి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణంలోని అరవింద్ నగర్ లో ప్రప్రథమ పిల్లల వైద్య



నిపుణులు డాక్టర్ కోటగిరి కృష్ణమూర్తి అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి వారి వెంట కాంగ్రెస్ నాయకులు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమాటల శ్రీనివాస్ తదితర నాయకులు ఉన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్

**చందుర్తి మే 12 ప్రభాతవార్త**

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మ్యాదరి మనోహర్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా అలాగే పల్లి శంకర్ గత కొన్ని రోజులుగా వెన్నుపూస వ్యాధితో బాధపడుతుండగా వారిని సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించారు, నిమ్స్ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు, ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జమల్లేశం, మాజీ ఎంపీటీసీమ్యాకల గణేష్ నాయకులు నాగం శ్రీనివాస్, అమర బండ సాయి, న్నాగ గణేష్, సలీం, రాజు, మల్లారెడ్డి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ పథకాల అమలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాసం వంటి వివిధ ప్రభుత్వ పథకాల అమలు ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి అనంతరం కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. నూతన రేషన్ కార్డులకు సంబంధించి ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియను తహసీల్దార్లు పర్యవేక్షి ంచాలని సూచించారు. ముఖ్యంగాకరీంనగర్ నగరపాలక పరిధిలోని ప్రక్రియ వేగవంతం చేయాలని, నిర్లక్ష ్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లాగిన్ లో ఉన్న భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలని తహసీల్దార్లకు సూచించారు. అన్ని మండల కేంద్రాల్లో మోడల్ ఇందిరమ్మ ఇళ్ల పనులను పూర్తి చేయాలన్నారు. మొదటి విడత చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గ్రౌండింగ్ పూర్తి చేసి బ్యాంకర్లకు పంపించాలన్నారు. లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని పేర్కొన్నారు. రుణాల మంజూరులో దివ్యాంగులకు,ఇప్పటివరకు ప్రభుత్వ పథకాలు పొందని పేదలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. మండలాల్లో ఎంపీడీవోలు, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లు ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కొందరు యజమానులు నివాసయోగ్యానికి అనుమతి పొందిన భవనాలను వాణిజ్య దుకాణాలకు అద్దెకు ఇస్తున్నారన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి కమర్షియల్ గా కన్వర్ట్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో అంగన్వాడీలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వెటర్నరీ ఉప కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్న మౌలిక వసతులపై దృష్టి పెట్టాలని తెలిపారు. కొత్తగా మంజూరైన భవనాలకు స్థల ఎంపికను పోతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి: ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణి కి మొత్తం 264 దరఖాస్తు రాగా వాటి పరిష్కారానికి అధికారులకు బదిలీ చేశారు.



# కరీంనగర్ వార్త

## సైన్యానికి మద్దతుగా సంఘీభావ ర్యాలీ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

దేశ ప్రజల రక్షణకు పాకిస్తాన్ తో యుద్ధం చేస్తున్న భారత సైన్యానికి (సాయుధ దళాలు) మద్దతుగా సోమవారం జిల్లా కేంద్రంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. టీఎన్జీవో, టీజీవో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీని కలెక్టరేట్ వద్ద కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ నుంచి ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా అమరవీరుల స్థూపం వద్దకు చేరింది. ర్యాలీలో వివిధ శాఖల అధికారులు, ఎన్ సీ సీ కేడేట్లు, నగరపాలిక కార్మికులు, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు. జాతీయ జెండాలను పట్టుకొని ర్యాలీ కొనసాగిస్తూ.. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. యుద్ధంలో వీరమరణం పొందిన జవాను మురళి నాయక్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, టీజీవో జిల్లా అధ్యక్షుడు కాళీచరణ్, పోలీసు,ఎక్సైజ్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## నిరక్ష్యపు శిశువులకు అండగా ఊయల కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

అప్పుడే పుట్టిన శిశువును వద్దనుకునే వారు నిర్లక్ ్ష్యంగా రోడ్లపై, కొత్త కుప్పల్లో వదిలి వేయవద్దని, శిశువుల సంరక్షణ ఏర్పాటుచేసిన ఊయల (క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్)లో వదిలి వెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు.సోమవారం జిల్లా కేంద్రంలోని మాత శిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్) లో, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మహిళా, శిశు, సంక్షేమశాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిశువుల స్వీకరణ కేంద్రం ను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. అప్పుడే పుట్టిన శిశువులను వద్దనుకునేవారు ఊయలను సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. శిశువులకు అనారోగ్య సమస్యలు ఉన్నా వైద్యం అందించి శిశుగృహకు తరలించి పెంచి పెద్ద చేస్తారన్నారు. ఈ ఊయల వద్ద ఎలాంటి సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండదని, ఊయలలో వేసిన వారిపై నిఘా, విచారణ వంటివి ఉండవని తెలిపారు. వివరాలు వెల్లడించినప్పటికీ అవి గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. నేరుగా శిశువును అప్పగించాలనుకునేవారు 9490881098 నెంబర్ కు సమాచారం ఇవ్వవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. శిశువులను రోడ్ల పైన, చెత్తకుప్పల పైన వదిలేయడం వల్ల మరణించే అవకాశం ఉందని,ఎంతోమంది పిల్లలు లేని దంపతులు దత్తత కోసం ఆశ్రయిస్తున్నారని తెలిపారు. వదిలి వేసిన శిశువులను చట్టప్రకారం దత్తత ఇస్తారని వివరించారు. ఆపదలో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098ను సంప్రదించాలని సూచించారు. త్వరలో జిల్లాలోని జమ్మికుంట, హుజూరాబాద్, చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఊయలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బస్టాండ్ లో రైల్వేస్టేషన్లలోనూ ఊయల ప్రారంభిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిఎంహెచ్వో వెంకటరమణ, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీన, డీసీపీఓ పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్



## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్


కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

నగరంలోని 11 వ డివిజన్ గౌతమ్ నగర్ లో సుడా నిధులు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.మాజీ కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సన్న,డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నెల్లి నరేష్ స్థానిక ప్రజల కోరిక మేరకు సోమవారం ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు.పద్మనగర్ బైపాస్ రోడ్డుకు సమీపంలో ఉన్న ఈకాలనీలో వర్షాకాలం వస్తే మురుగు గుర్తై బురదమయంగా నడవలేకుండా తయారవుతుందని ఇండ్లలోకి నీరు చేరడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని మా దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. వర్షాకాలం ప్రారంభం అయ్యేవరకు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టరును ఆదేశించామని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్టల లింగన్న, వడ్లకొండ సంపత్, చంద్రయ్య, అంజయ్య, మున్నక్క, విజయ, దీకొ రాజేంద్ర ప్రసాద్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రంగనాథ స్వామి దేవాలయ దశమ వార్షికోత్సవం...

తిమ్మాపూర్, ప్రభాత:

తిమ్మాపూర్ మండలం లోని నేదునూర్ గ్రామంలో శ్రీ రంగనాథ స్వామి దేవాలయ దశమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంటెల శ్రీనివాస్ రెడ్డి, ఒంటెల నారాయణరెడ్డి, ఎడమ శ్రీ రంగారెడ్డి, చల్ల రమణారెడ్డి,ఒంటెల నరేందర్ రెడ్డి,ఒంటెల మల్లారెడ్డి, ఒంటెల రవీందర్ రెడ్డి, ఒంటెల జగన్ రెడ్డి, కాల్వ లచ్చయ్య గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు డివైడర్ల వద్ద పరిశీలించిన సీఐ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

రాజీవ్ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండి కాలనీ వద్ద రాజీవ్ రహదారిపై ఉన్న డివైడర్ ను తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్, ఎల్ఎండి ఎస్ఐ వివేక్, ఎస్ హెచ్ ఓ క్రాంతికుమార్ హెచ్చెఆర్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. డివైడర్ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించిన పోలీసులు అక్కడికి వెళ్లి పరిశీలించారు. గతంలో మూసివేసి ఉన్న డివైడర్ను తిరిగి తెరవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించారు. ఇక్కడ రోడ్డు దాటుతున్న వాహనాలకు ప్రమాదాలు జరుగుతుండడంతో అధికారులు పరిశీలించారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని అధికారులు తెలిపారు.





# త్రివిధ దళాల క్షేమార్ధం ఆలయంలో ప్రత్యేక పూజలు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉగ్రవాదులను హతమొందించడంలో ముందుండి కష్టించి పనిచేసి అపరేషన్ సిందూర్‌లో 9ఉగ్రస్థావారాలపై దాడులు చేసి భారత్ త్రివిధ దళాలు చేసిన తీరును దేశంలోని ప్రజలు హర్షించారు. ఈ త్రివిధ దళాలు ఆయురారోగ్యాలతో ఉండాలని కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో భారత సైనిక త్రివిధ సైనిక దళాలకు మద్దతుగా, వారి క్షేమార్థం అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు మాట్లాడుతూ మన దేశంలోని త్రివిధ దళాలకు మద్దతుగా, వారి క్షేమార్థం భగవత్ అనుగ్రహం కోసం పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర ఆలయం స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా 108 లీటర్ల ఆవుపాలతో, 108 కొబ్బరికాయలతో ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించామన్నారు. ఇది యుద్ధం కాదని ధర్మం, దేశ గౌరవం కోసం పోరటామని, మన ఐక్యత, మన దేశభక్తి ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు. పాకిస్తాన్‌కు భారతదేశం ఎంటో స్పష్టంగా చెప్పే సమయం వచ్చిందని, భారత్ ఏకమైతే ఎంత శక్తివంతమైనదో చూపే సమయం ఆసన్నమైందన్నారు. మన త్రివిధ దళాల సైనికులకు శ్రీ విశ్వేశ్వర స్వామి వారి పరిపూర్ణమైన అనుగ్రహం కలిగి మరింత శక్తి యుక్తులను వారికి ప్రసాదించి ఉగ్రమూకలను తుద ముట్టించి భారతదేశం విజయానికి దూసుకెళ్లాలని అపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని ఆ దేవుని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు గందె రఘు, శ్రీనివాస్, పాకాల రవీందర్, కెంసారపు సురేష్, చంద్రమొగిలి, ఆకుల రాజేందర్, కొలకాని రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.



## హుజూరాబాద్ వార్త



## ముఖ్యమంత్రి వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం -- జేడీఎస్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై గోప్యత పాటించకుండా మీడియా ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అంతర్గత ఆర్థిక వ్యవస్థను బహిరంగంగా వ్యాఖ్యానించడం రాజ్యాంగ విరుద్ధమేనని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు. సోమవారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం దివాలా తీసిందని నన్ను చంపుకుంటారా.....? కోసుకుంటారా...? అని ముఖ్యమంత్రి స్థాయిలో మాట్లాడడం ఓట్లు వేసిన ప్రజలను అవమానించడమేనని అన్నారు. ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో నెరవేర్చకుండా ఇలాంటి మాటలను మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. ప్రజలను పరిపాలించడం ముఖ్యమంత్రికి ఇబ్బందిగా ఉంటే వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, సమర్థవంతమైన నాయకునికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి పదవిని అప్పగించి రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిని మెరుగుపరిచేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.



## దళిత రత్న అవార్డు గ్రహీత బత్తుల పాండుకు సన్మానం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర స్థాయిలో క్రియాశీల పాత్ర పోషించి



దళిత జాతికి తను చేసిన సేవలు తెలంగాణ ప్రభుత్వం గుర్తించి కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామానికి చెందిన బత్తుల పాండు కి రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డు అందజేసింది. ఈ సందర్భంగా మండలంలోని గండ్రపల్లి గ్రామంలో సోమవారం గండ్రపల్లి సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు గాదె ప్రభాకర్ పటేల్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రౌతు అఖిల్ కుమార్, చల్ల నర్సయ్య, శ్యామల, సంతోష్, రావుల సంపత్ పాల్గొన్నారు.

## వడదెబ్బకు గుర్రై రైతు మృతి

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని మోత్కులగూడెం కి చెందిన నాగపురి సాయిలు గౌడ్(70) అనే రైతు వడదెబ్బకు గుర్రై మృతి చెందినట్లు



గ్రామస్తులు తెలిపారు. బంధువులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.... సోమవారం మధ్యాహ్నం వరి పంట కోయడానికి వరి కోత మిషన్ వచ్చిందని పొలం దగ్గరికి వెళ్లి ఎండ తీవ్రత తట్టుకోలేక వడదెబ్బకు గుర్రై మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతి చెందిన నిరుపేద రైతు సాయిలు గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని, 9వ వార్డ్ మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు -- ఏఎస్ఐ కమల

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

మద్యం సేవించి వాహనాలను నడపరాదని ఏఎస్ఐ కమల అన్నారు. హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం పోలీసులు



విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసి వాహనాలకు ఫైన్ పడినప్పటికి చలాన్లు కట్టని వారిని తనిఖీ చేసి చాలాన్లను వారిచే కట్టించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఆపి నెంబర్ ప్లేట్లను అమర్చుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ కమల మాట్లాడుతూ.... తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, నిబంధనలు పాటించని వారికి ఆన్ లైన్ ఛానల్ ద్వారా ఫైన్ పడుతుందని, వాటిని వెంటనే చెల్లించాలని అన్నారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడపరాదని, దీనివల్ల ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఇబ్బందులు వస్తాయని అన్నారు. ఈ తనిఖీల్లో ఓదయ్య, అఖిల్, రాజశ్రీ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## నీటి బిందెలతో గౌడ కులస్థులు ఊరేగింపుగా.... ఎల్లమ్మ గుడి వద్దకు....

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం వల్బాపుర్ గ్రామ గౌడ కులస్తులు సోమవారం ప్రతి ఇంటింటి నుండి నీటి బిందెతో మహిళలు నెత్తిన ఎత్తుకొని ఊరేగింపుగా బయలు దేరి ఎల్లమ్మ గుడి వద్దకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు మాట్లాడుతూ కులస్తులను సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో పాడి పంటలతో తుల తూగాలని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.



## భారత సైనిక త్రివిధ దళాల క్షేమం కోసం శివాలయంలో ప్రత్యేక పూజలు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

భారత సైనిక త్రివిధ దళాలకు మద్దతుగా వారి క్షేమం కోసం జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనదేశంలోని త్రివిధ దళాలకు మద్దతుగా వారి క్షేమార్థం, భగవద్ అనుగ్రహం కొరకు జమ్మికుంటలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా 108 లీటర్ల ఆవు పాలతో, 108 కొబ్బరికాయలతో ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది యుద్ధం కాదని, ధర్మం కోసం, దేశ గౌరవం కోసం పోరాటమని, మన ఐక్యత, మన దేశభక్తి ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు. పాకిస్తాన్ కు భారతదేశం ఏంటో స్పష్టంగా చెప్పే సమయం వచ్చిందని, భారత్ ఏకమైతే ఎంత శక్తివంతమైందో చూపే సమయం ఇదేనని, అందుకే మన త్రివిధ దళాల సైనికులకు శ్రీ విశ్వేశ్వర స్వామి వారి పరిపూర్ణమైన అనుగ్రహం కలిగి మరింత శక్తి, యుక్తులను వారికి ప్రసాదించి ఉగ్రమూకులను తుద ముట్టించి భారతదేశం విజయపతానికి దూసుకెళ్లాలని, ఆపరేషన్ సింధూర్



విజయవంతం కావాలని ఆ విశ్వేశ్వర స్వామిని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ పుర ప్రముఖులు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు, భవాని భజన మండలి భక్తులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

## డిసిఎం వ్యాన్ ఢీ -- నాలుగు గొర్రెలు మృతి

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రానికి చెందిన చిన్నాల సమ్మయ్య అనే గొర్రెల కాపరికి చెందిన నాలుగు గొర్రెలను సోమవారం డిసిఎం వ్యాన్ ఢీ కొట్టగా అక్కడిక క్కడే మృతి చెందాయి. వివరాలు ఇలా ఉన్నాయి..... మామిడాల పల్లి గ్రామం నుండి సీడ్ బస్తాల లోడుతో వీణవంక మీదుగా కరీంనగర్



వెళ్తున్న డిసిఎం వ్యాన్ కల్వల రహదారిపై వెళ్తున్న గొర్రెలను ఢీకొట్టడంతో సంఘటన స్థలములో మృతి చెందాయి. సుమారు వీటి విలువ రూ. 50 వేలు ఉంటుందని బాధితుడు పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణం శాంతి నగర్‌కు చెందిన రాజమణి చందపల్లి శివారులో గల సర్వే నెంబర్ 645లో 100 చదరపు గజాల భూమి ప్రభుత్వం తమకు కేటాయించిందని, అక్కడ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు తమకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామానికి చెందిన రాజు సర్వే నెంబర్ 113ఏ/1లో ఉన్న ఎకరం 3 గుంటల భూమి తన తండ్రి పేరు మీద ఉందని, తెల్ల కాగితాలపై సంతకం తీసుకొని తన తండ్రి భూమి అక్రమంగా పట్టా చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహశీల్దార్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## పదోన్నతితో కూడిన బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 వర్క్‌షాప్‌లో డిజిఎంగా విధులు నిర్వహించిన ఎజిఎంగా పదోన్నతితో భూపాలపల్లికి బదిలీపై వెళ్తున్న ఎం.ఎర్రన్నను టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వర్క్‌షాప్‌లో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం కమిటీ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, వర్క్ షాప్ మాజీ పిట్ సెక్రటరీ దాస్యం సురేందర్, నాయకులు బుద్ధార్తి బాబు, రఘు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# దేశ వ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెల 20న దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలని సింగరేణి జెఎసి సంఘాల నాయకులు ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఐఎన్‌టియుసి నాయకులు గద్దం క్రిష్ణ, సిఐటియు నాయకులు నాగరాజు, గోపాల్, టిబిజికెఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి, ఐఎఫ్‌టియు నాయకులు కె.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. సింగరేణిలో కొత్త గనులు రావడం కోసం, 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను కొనసాగించాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని తదితర డిమాండ్‌లతో సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సోమవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె ఓసిపి 5లో జరిగిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్‌లుగా మార్చిందని వారు ఆరోపించారు. దీని వల్ల ఇప్పుడు కార్మిక వర్గం అనుభవిస్తున్న అనేక హక్కులు హరించిపోతాయని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్న బొగ్గు బ్లాక్‌లను కోల్ ఇండియాకు, సింగరేణికి కేటాయించకుండా వేలం పాట ద్వారా ప్రైవేట్‌కు ఇవ్వడం జరిగిందని వారు విమర్శించారు. ఇప్పటికే దాదాపు 160కి పైగా బొగ్గు బ్లాకులను ప్రైవేటుకు ఇచ్చారని వారు ఆరోపించారు. సింగరేణికి వేలం పాట లేకుండా కొత్త గనులు వస్తనే మనుగడ కొనసాగుతుందని, లేకుంటే యువ కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమ్మెలో దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు తదితర సంస్థలు పాల్గొంటున్నాయని, కనుక సింగరేణి కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు కూడా పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. అదేవిధంగా సింగరేణికి చెందిన సమస్యలను కూడా సమ్మె నోటీసులో పేర్కొంటూ యాజమాన్యం నోటీసు అందించడం జరిగిందని వారు తెలిపారు. ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి



మడ్డి ఎల్లా గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెఎసి సంఘాల నాయకులు కవ్వంపల్లి స్వామి, ఆరెల్లి పోశం, మాదన మహేష్, రంగు శ్రీను, గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, గుర్రం ప్రభుదాస్, ఉదయ భాను, చంద తిరుపతి, గంగ్ర దామోదర్ రావు, కే.శంకర్, మెండె శ్రీనివాస్, రాజమౌళి, గౌస్, వడ్డెపెల్లి శంకర్, నూనె కొంరయ్య, పర్వపల్లి రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముందు పహల్గాంలో ఉగ్రవాదుల దాడుల మృతి చెందిన వారికి, అదేవిధంగా భారత్ పాక్ యుద్ధంలో మరణించిన సైనికులకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు.

## వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా యూనిక్ ఐడి కార్డులను తీసుకోవాలి

జూలపల్లి, ప్రభాతవార్త:




వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా యూనిక్ ఐడి కార్డులను తీసుకోవాలని జూలపల్లి మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష తెలిపారు. ఈ మేరకు సోమవారం మండలంలోని అబ్బాపూర్, పెద్దాపూర్ గ్రామాల్లో రైతులకు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధార్ తరహాలోనే భూమి ఉన్న ప్రతి రైతుకు కూడా యూనిక్ ఐడి కార్డు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తుందని దీనివల్ల భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రైతులకు ఉండవని తెలిపారు. వ్యవసాయాన్ని సాంకేతికంగా అభివృద్ధి చెందిందేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఇందులో 11 నెంబర్లు గల యూనిక్ ఐడి నెంబర్ ఉంటుందని కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి రైతు తమ ఆధార్, మొబైల్, పట్టా పాసు పుస్తకంతో గ్రామ వ్యవసాయ అధికారిణి సంప్రదించి యూనిక్ ఐడి కార్డు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు కిరణ్మయి, శ్రీవాణి రైతులు పాల్గొన్నారు.

# ముదిరాజులను బీసీ డీ నుంచి బీసీ ఏకు మార్చాలి

కార్పొరేషన్ చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ముదిరాజు కులస్తులను బీసీ డీ నుండి బీసీ ఏ లోకి మార్చాలని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోర జ్ఞానేశ్వర్‌రావు అన్నారు. మున్సిపల్ పరిధి లోని పూసాల ముదిరాజ్ సంఘం భవనం, పెద్దమ్మ దేవాలయం ను ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, మాజీ ప్రభుత్వ హైకోర్టు న్యాయవాది డీఎల్ పాండు, యూనివర్సిటీ నాయకులు జగన్, బొక్క శ్రీనివాస్ లు సందర్శించారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుర్రాల మల్లేశం ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ గతంలో చాలా ప్రభుత్వాలు వచ్చాయి కానీ ఏనాడు ముదిరాజు లను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. తెలుగుదేశం కాంగ్రెస్ బిఆర్ఎస్, ముదిరాజులను పార్టీలో బిసి ఏ నుండి బీసీఏ కు వాగ్దానం చేయడం జరిగిందని ఇప్పటివరకు అమలు చేయలేదని, అలాగే మన జాతికి రావలసిన హక్కులు పోరాడి తెచ్చుకోవాలన్నారు. ఎవరు ఏ పార్టీలో ఉన్న ఏ సంఘాలలో ఉన్న జాతికి వచ్చేసరికి ముదిరాజులంతా ఏకతాటిపై రావాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ముగ్గురు కార్పొరేషన్ చైర్మన్లు కలిసి పది జిల్లాలు తిరిగి మత్స్యకారుల సమస్యలు పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రాల శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్, కంకణాల సతీష్, ఉస్సేం రవి, కనకయ్య, రవి, కనకయ్య, లక్ష్మీ నారాయణ, లక్ష్మయ్య, సుమన్, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు..

## పాకిస్తాన్ గూబ గుయ్యిమనేలా దీటైన జవాబిచ్చిన ప్రధాని

బిజెపి నేతలు సంజీవరెడ్డి, కందుల సంధ్యారాణి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

హిందువులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన దాడికి భారత ప్రభుత్వం పాకిస్తాన్ గూబ గుయ్యిమనేలా ధీటైన జవాబు ఇచ్చిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అన్నారు. సోమవారం రామగుండం నియోజకవర్గంలోని మూడు మండలాలకు అధ్యక్షులను ప్రకటించిన రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణితో కలిసి మాట్లాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలు భారత ప్రజలకు శ్రీరామరక్షగా నిలుస్తున్నాయని తెలిపారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే బిజెపితోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో పార్టీ పునర్వైభవానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. బూత్ స్థాయిలో పార్టీని బలోపేతంపై దృష్టి సారించినట్లు ప్రకటించారు. అనంతరం ఎన్టీపీసీ మండల అధ్యక్షుడిగా మిట్టపల్లి సతీష్ కుమార్, తిలక్ నగర్ మండలాధ్యక్షుడు ఐత పవన్ కుమార్, 8వ కాలనీ అధ్యక్షులుగా ఆకుల శశికుమార్‌లకు నియామకపు పత్రాలు అందజేశారు. నూతన బాధ్యులు సమష్టిగా పని చేసి రానున్న రామగుండం కార్పొరేషన్ ఎన్నికలలో కమలం జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కోమల మహేష్, గాండ్ల ధర్మపురి, మూకిరి రాజు, తోట కుమారస్వామి, మచ్చ విశ్వాస్, వివిధ మండలాల అధ్యక్షులు అవర్ల, గుండబోయిన భూమయ్య, కన్నూరి భాస్కర్, మారేపల్లి శ్రీనివాస్, లింగానాయక్, పొట్ల వెంకటేష్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రం ప్రారంభం

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున దారుకేర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలి వేంద్రం స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. వేసవికాలం వారసంతకు వచ్చే ప్రజల దాహార్తి తీర్చడం కోసం దారుకేర్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఇంచార్జ్ డాక్టర్ కుద్దూస్, జూలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మ పోశాలు, ఎంపీ ఓ అనిల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కాజా ముజిబుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గౌతమ బుద్ధుని 3569 వ జయంతి

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో వైశాఖ పూర్ణిమ బుద్ధ పూర్ణిమ సందర్భంగా గౌతమ బుద్ధుని 3569వ జయంతిని ఘనంగా నిర్వహించినారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ పాల్గొని కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి నారు అనంతరం ఎస్సై రమేష్ మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు శాంతి స్వరూపుడని సమస్త జీవుల సుఖమయ జీవనం కోసం తన 29 వ ఏట రాజ్యాన్ని, రమను, సుతుని, సమస్త సంపదలను, సుఖాలను త్యజించి పరివ్రాజకుడై, కఠోర తపమాచారించి, పరిపూర్ణ జ్ఞానోదయుడై 45 సంవత్సరాలు నిర్విరామంగా కాలినడకన తిరిగి ధమ్మ బోధ చేసిన తథాగత బుద్ధుడు జన్మించిన, జ్ఞానోదయుడైన, మరియు మహా పరినిర్వాణం చెందిన మహా పవిత్రమైన ఈరోజు వైశాఖ పూర్ణిమ. బుద్ధ పూర్ణిమ పురస్కరించుకొని మీ అందరికీ బుద్ధ పూర్ణిమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యా అతీథీ పొత్కపల్లి ఎస్సై దీకోండ రమేష్, అంబెద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు మాటురి రత్నం, మాజి సర్పంచ్ కుంచం మల్లయ్య పంచాయితి కార్యదర్శీ శ్రీనివాస్ మాజీ వార్డు సభ్యులు దోడ్డే శంకర్, మహిళ నాయకురాలు పూరెళ్ళ స్వప్న గౌడ్, బహుజన నాయకులు సాతురి అనిల్ పాకల కరుణకర్ రెడ్డి ,సాతురి రాజేశం మాటురి వంశీ , క్యాదసి కిరణ్, సాతురి నరేష్ లు పాల్గోన్నారు.

## లైంగిక వేధింపుల చట్టాల పట్ల ఒక రోజు వర్క్ షాప్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1, 2, 3, ఎఎల్పి, భూపాలపల్లి ఏరియాలకు చెందిన ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీల సభ్యుల కోసం లైంగిక వేధింపుల చట్టాల పట్ల ఒక రోజు వర్క షాప్ నిర్వహించారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో నిమ్‌లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిఎం బి.వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. హిందూస్థాన్ అకాడమీ ఆఫ్ లా అడ్వకేట్ అండ్ పార్ట్నర్ ఎక్స టర్నల్ ఫాకల్టీ వి.పార్వతీశ ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీల సభ్యులకు ఒక్కరోజు అవగాహన వర్క్ షాప్ నిర్వహించారు. ఇందులో మహిళలపై లైంగిక వేధింపులకు సంబంధించిన చట్టాలపైనే వివరణ కమిటీ యొక్క విధులు బాధ్యతలు, విచారణ విధానాలు మొదలైన విషయాలపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఆర్జీ 2 ఏరియాలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీల పట్ల అవగాహన కలిగి ఉన్నారని, ఈ కార్యక్రమం ద్వారా చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండడం ద్వారా ఇంకా ఎక్కువ సమర్ధవంతంగా పనిచేయడానికి వీలవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం (పర్స నల్), అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, నిమ్ ఇన్‌చార్జ్ ఎస్‌డిఎం హుస్సైనీ, డీజీఎం సింటార్స్ విజయ్ కుమార్ తదితరులున్నారు.

## క్రీడాకారులకు టీ షర్టు పంపిణీ

చొప్పదండి ,ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలో సిపిఎల్ క్రికెట్ పోటీలు ప్రారంభం కావడంతో పట్టణంలోని 12వ వార్డు క్రికెట్ క్రీడాకారులకు కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ టీ షర్టులను పంపిణీ చేశారు క్రీడాకారులు నైపుణ్యంతో ఆడి విజయం వైపు వెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ఏటీఎం ఏ చైర్మన్ గుర్రం రాజేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుమారస్వామి కొట్టే చంద్రయ్య సోషల్ మీడియా ఇన్చార్జి సంబో జి సునీల్ బొడిగ వెంకన్న తిరుపతి కళ్యాణ శ్రీనివాస్ మంద నరసయ్య పలువురు12వ వార్డు క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఒకటో వార్డు క్రీడాకారులకు క్రీడ దుస్తుల పంపిణీ

చొప్పదండి, ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న సిపిఐ క్రికెట్ పోటీలలో పాల్గొంటున్న పట్టణంలోని ఒకటో వార్డు క్రీడాకారులకు మాజీ కౌన్సిలర్ కొట్టా అశోక్ క్రీడా దుస్తులను అందజేశారు ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ఏటీఎంప అధ్యక్షులు గుర్రం రాజేందర్‌రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమల్ల గంగయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్నూరు సంఘం పట్టణ శాఖ అధ్యక్షులు కొట్టే చంద్రయ్య వెంకటేష్ మంద నరసయ్య సోషల్ మీడియా ఇన్చార్జి సంబోజి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా పౌర్ణమి వేడుకలు

చొప్పదండి, ప్రభాతవార్త :



పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ మేరకు ఉదయం జ్ఞాన సరస్వతి అమ్మవారికి అభిషేకం అర్చన ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు లక్ష్మీ జ్ఞాన సరస్వతి లలితాదేవి లకు వేద పండితులు పూజా కార్యక్రమాలను నిర్వహించి వచ్చిన భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు ఈ సందర్భంగా నిర్వహించిన పల్లకి సేవలో పలువురు భక్తులు పాల్గొని అమ్మవారి పల్లకి మోస్తూ ఆనంద పరవశంలో మునిగి తేలారు అనంతరం చొప్పదండి పట్టణానికి చెందిన పోలీస్ రవీందర్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి లత అన్న ప్రసాద వితరణ చేశారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు భక్తులకు పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు.

## ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

మల్యాల, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర సాధన లో పాటుపడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో లో పేర్కొన్న హామీలను నెరవేర్చాలని జగిత్యాల జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు జవ్వాజి శంకర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు, ఉద్యమకారులకు 250 గజాల స్థలం, రూ, 25 వేల పెన్షన్, ఉద్యమకారులకు సంక్షేమానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు ప్రకటన చేయాలని కోరగా, మంత్రి ఇందుకు సానుకూలంగా స్పందించారని తెలిపారు, కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి, నియోజకవర్గం కన్వీనర్ కొంద్ర ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.




## సింగరేణి సెక్టార్ 3 స్కూల్ సందర్శించిన జిఎం,నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని సెక్టార్ 3 స్కూల్‌ను ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్యతో కలిసి గుర్తింపు సంఘం ఎఐటియుసి జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్‌లోని ఇన్ఫ్రాస్ట్రక్చర్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, గేమ్స్ రూమ్ వంటి వసతులను పరిశీలించారు. మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడుతూ కార్మిక కుటుంబాల పిల్లలకు ఉన్నతమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాంతంలో సిబిఎస్ఇ విధానంతో స్కూల్‌ను ఈ ఏడాది నుంచి ప్రారంభించనున్నారని, తొలిదశ అడ్మిషన్లు త్వరగా ప్రారంభించాలని, స్కూల్ బస్సుల కోసం టెండర్ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీలు వైవి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, ముష్కె సమ్మయ్య, బాజీ సైదా, ఆర్జీ2 బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఆర్జీ3 బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్‌సి రెడ్డి, జిఎం కమిటీ సభ్యులు గంధం సాంబశివరావు, నాయకులు మోట పలుకుల మహేందర్, చిట్టెంపల్లి మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకార మహోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



పట్టణ ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఫోటోగ్రాఫర్ల అధ్యక్షునిగా అమ్మ చంద్రమోళి, ప్రధాన కార్యదర్శిగా గూడెల్లి తిరుపతి, కోశాధికారిగా నిమ్మల కుమారస్వామిలతో జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షుని బెల్లంకొండ విజయేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. స్థానిక భవాని గార్డెన్ జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## రోగులకు నర్సులు అందించే సేవలు ఎనలేనివి

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



రోగులకు నర్సులు అందించే సేవలు ఎనలేనివని సింగరేణి కార్పొరేట్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ నర్సుల డేను పురస్కరించుకొని చీఫ్ మెడికల్ అధికారి కార్పొరేట్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ సెక్టర్ 3 డిస్పెన్సరీని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా నర్సింగ్ స్టాఫ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్యరంగంలో నర్సులు చూపే అంకితభావం, సేవా నిబద్ధత, ప్రేమతత్వాన్ని స్మరించేందుకు ఈ రోజు ఎంతో ప్రాధాన్యమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా వారిని సెక్టర్ 3 డిస్పెన్సరీ వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ 3 డిస్పెన్సరీ మెడికల్ సూపరెంటెండెంట్ డాక్టర్ మహిపాల్, వైద్య సిబ్బంది ఉన్నారు.

# గోవులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-వేములవాడ తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో ఆకస్మిక తనిఖీ**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని గోవుల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆలయ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత, సౌకర్యాలను పరిశీలించి, వాటి సంఖ్య పై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడతూ ఎండా కాలం నేపథ్యంలో గోవుల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటికి అందించే దాణా, మేత, తాగునీరు విషయాలను జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. వాటికి టీకాలు, ఇతర అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. గోవుల వయసు ఆధారంగా...గోవుల వయసు ఆధారంగా వాటిని వివిధ షెడ్ లలో పెట్టాలని, గోశాలలోని షెడ్లలో ఫాగర్స్ (నీటి తుంపర్ల) యంత్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని గోవులకు సరిపడా పచ్చిగడ్డిని మరింత అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి గోవుకు జియో ట్యాగింగ్ తో కూడిన పరికరాన్ని పెట్టాలని తద్వారా కోడెల పంపిణీ అనంతరం వాటి యొక్క లొకేషన్ ట్రాకింగ్ చేయవచ్చని పేర్కొన్నారు. వీటిని త్వరితగతిన సేకరించాలని అధికారులు సూచించారు. అనంతరం గోవులకు గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సిన్లు వేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వినోద్, జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి, ఆలయ ఏఈవో శ్రీనివాస్, గోశాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని స్వాగతి స్తున్నమని నేటి నుంచి వారు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులేనాని, వారు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలనీ ప్రభుత్వ ఆది శ్రీనివాస్ అన్నారు వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ప్రభుత్వ విప్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు పోతుందనీ అన్నారు ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నమని, అర్హులైన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వేములవాడలో గుడి అభివృద్ధి పనుల విషయంలో అందరి సలహాలు సూచనలు తీసుకొని ముందుకు పోతానని అన్నారు ఈ కార్యక్రమంలో అర్బన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిల్లి కనకయ్య తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## రాజన్నను దర్శించుకున్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవ స్థానంను శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ సోమ వారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సంప్ర దాయం ప్రకారం అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో ఆల యంలోకి స్వాగతం పలికారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ఈ సందర్భంగా కోడె మొక్కులను చెల్లించుకొని, అనంతరం స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. తదనంతరం కల్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇచ్చారు. ఆలయ ఈవో కె.వినోద్ రెడ్డి శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు.

## అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మంలడం కొలనూర్ గ్రామంలో అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకో వాలని ప్రజావాణిలో సోమ వారం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు వ్యవ సాయ భూమి సర్వే నెంబర్ 293/సిలో 38గుంటల వెంచర్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసి విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీకి 10 శాతం వాటా 3.8గుంటల భూమి రావాల్సి ఉందని, నాలా కన్వర్షన్ జరగలేదని, దీనిపై గ్రామ పంచాయతీ కార్యదర్శికి, తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని, కానీ ఎలాంటి స్పందన లేదని, గ్రామ పంచాయతీకి రావాల్సిన వాటా 3.8గుంటల భూమిని ఇప్పించాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన తిరుపతి యాదవ్, తాళ్లపల్లి శేఖర్ గౌడ్, వి.తిరుతి, ఎన్.గణేష్, తుడి దేవేందర్ రావు ఉన్నారు.

## వార్త కథనానికి స్పందన

కొనరావుపేట, ప్రభాతవార్త:




ఈ నెల 8న వార్త జాతీయ దినపత్రికలో 'రోడ్డుపై పారుతున్న మురుగు' అనే శీర్షికన ప్రచురితమైన వార్త కథనానికి స్పందన లభించింది. కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామ పరిధిలోని గొల్లపల్లిలో రోడ్డుపై మురుగు నీరు పారుతుండగా వార్తలో కథనాన్ని ప్రచూరించడం జరిగింది. దీంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి అనిల్ సోమవారం శుభ్రం చేయించారు. గొల్లపల్లిలో మురికి నీరు నిలవకుండా పనులు చేయించారు. దీంతో స్థానికులు సమస్యపై కథనాన్ని ప్రచూరించిన వార్త దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

## వీర జవాన్ల సేవలు దేశం ఎన్నటికీ మరువదు

కొనరావుపేట, ప్రభాతవార్త:



మాతృ భూమి కోసం అమరులైన వీర జవాన్ల సేవలు దేశం ఎన్నటికీ మరువదని భజరంగ్ దళ్ యూత్ అధ్య క్షులు కొమ్ము మధు అన్నారు. కొనరావుపేట మండలం నాగారం గ్రామంలో దేశ భద్రతలో ప్రాణా లు ఫణంగా పెట్టి వీర మరణం పొందిన భారత జవాన్లకు భజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం ఘనం నివాళి అర్పించారు. గ్రామంలో కొవ్వత్తులతో ర్యాలీ తీసి వీర జవాన్ల మరణానికి కొద్ది సేపు మౌనం పాటించారు. దేశం కోసం వారు చేసిన సేవలు, అమరులైన జవాన్ల త్యాగాలు యావత్ దేశం స్మరించుకుంటుందని, పాకిస్తాన్, భారత్ మధ్య జరిగిన కాల్పుల్లో భారత సైనికులు ప్రాణాలు కొల్పోవడం విషాదకరమని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మ్యాకల శ్రవణ్, కార్యదర్శి బొడ్డు ఉజ్వసంత్, భజరంగ్ దళ్ సభ్యులు, గ్రామ యువకులున్నారు.

# వేములవాడ వార్త



## మూడపల్లిలో అక్రమ నిర్మాణం పనులను పరిశీలించిన రెవెన్యూ అధికారులు

చందుర్తి మే 12 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిని అనుకుని ఓ వ్యక్తి అక్రమ నిర్మాణాన్ని చేపట్టాడు, గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వెనకల గల ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడం చేపట్టడంతో గ్రామస్తులు తాహసిల్దార్ శ్రీనివాస్ దృష్టికి తీసుక వెళ్ళగా నిర్మాణం జరిగే స్థలాన్ని రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేందర్ పరిశీలించి నిర్మాణ పనులు ఆపాలని ఆదేశించారు, గ్రామపంచాయతీ నుండి ఎలాంటి అనుమతి లేకుండా నిర్మాణం చేపట్టడంతో వివాదం తెరపైకి వచ్చింది, గతంలో కూడా ఈ రైతు ప్రభుత్వ భూమి లో బోరు వేయగా మిషన్ భగీరథ పైపు పగిలి ప్రభుత్వానికి నష్టం వాటిల్లింది, ప్రభుత్వ భూమిని అక్రమించిన వ్యక్తిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అక్రమ నిర్మాణం పై పంచాయతీ కార్యదర్శి అనిల్ ను ప్రభాతవార్త వివరణ కోరగా గ్రామంలో చేపడుతున్న నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని అక్రమ కట్టడాలను తొలగిస్తామని తెలిపారు.

## చందుర్తి మండలంలో ఘనంగా బుద్ధ పౌర్ణమి వేడుకలు

చందుర్తి,మే12 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంతో పాటు లింగంపేట గ్రామంలో సోమవారం బుద్ధ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు, బుద్ధ విహార్ లో గౌతమ బుద్ధుడి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ మ్నరసింహారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వం అంటే మనిషిని మనిషిగా గౌరవించడం మాత్రమే కాదు ... సమస్త జీవులను, ప్రకృతిని ప్రేమించడం అని హింస శరీరకమైనది మాత్రమే కాదు హీనంగా చూడడం, అవమానించడం, శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకపోవడం అనే ప్రవచనాలతో గౌతమ బుద్ధుడి బోధనలు ప్రపంచానికి ఆదర్శమని కొనియాడారు, ఈ కార్యక్రమంలో దప్పుల అశోక్, మ్యాకల ఎల్లయ్య, ఇస్మాయిల్, బౌద్ధ ఉపవాసకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసి పోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

## సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపు

గోదావరిఖని, ప్రభాతవార్త:



కేంద్రం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న దేశవ్యాప్త సమ్మెలో సింగరేణిలో పనిచేస్తున్న పర్మనెంట్, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గని వద్ద సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కుల నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ గేట్ మీటింగ్‌లో ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ , టిఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు ఎస్.రవీందర్, టిబిజికెఎస్ నాయకులు ఫయాజ్ బేగ్ తదితరులు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. సింగరేణిలో కొత్త భూగర్భ గనులు ఏర్పాటు చేయాలని, సింగరేణి బ్లాకులను ప్రైవేటు పరం చేయకుండా సింగరేణి నిర్వహించాలని, బొగ్గు ఆధారిత పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి అవకాశాలను పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సింగరేణి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచడంలో కోలిండియా ఒప్పందాలు కార్మిక చట్టాలు చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయడంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, కోల్ ఇండియా కాంట్రాక్టు కార్మికుడికి రోజుకు 1250 రూపాయలు చెల్లిస్తుంటే సింగరేణిలో 526 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు కొమురయ్య, శ్రీధర్, రాజేష్, ఈ.నరేష్ , ఈదునూరి రామకృష్ణ, ఐ.రాజేశం, ప్రసాద్, ఎం.కొమురయ్య, ఎడ్ల రవికుమార్, టిఎస్‌యుఎస్ ఫయాజ్ బేగ్, రాజబాబు తదితరులున్నారు.

# ఉద్యమకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి

### కలెక్టర్‌కు ఉద్యమకారుల సంఘం వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయ శ్రీ హర్షకు సోమవారం ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 13 సంవత్సరాలు ఉద్యమం చేశామని, రాష్ట్రం వస్తే ఈ ప్రాంత ప్రజల బతుకులు మారుతాయి అని ఎన్నడు వినతిరిగి చూడకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారని, రాష్ట్రం కోసం ఎన్నో వనరులు వేచి చేసామని, చాలా ఆర్థికంగా నష్టపోయామని కనీసం ఇప్పుడైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమను గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు. దానికోసం రాష్ట్రంలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు అందరు ఉద్యమ



కారుల సంక్షేమం కోసం ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమకారులు నూనె రాజేశం, చంద్రకళ, బత్తుల శంకర్, కల్వల తిరుపతి, దామ సదయ్య, నూనె మల్లీశ్వరీ, దొంకెన రవీందర్, కంకటి శ్రీనివాస్, మంద భాస్కర్, జక్కుల మల్లయ్య, ఎదురుమట్ల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కల్వచర్ల లో రథోత్సవ ఊరేగింపు

రామగిరి ప్రభాతవార్త:



కల్వచర్ల గ్రామంలోని పురాతన ఆలయం శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సాగరాచార్యులు ఆధ్వర్యంలో రథోత్సవ వేడుకలు ప్రారంభించారు. తర్వాత రథమును ఊరేగింపుగా కల్వచర్ల వాడవాడలో తిరుగుతూ మహిళలు మంగళహారతు లతో స్వాగతం పలికారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమం కనుల విందుగా జరిగింది. ఈ కార్యక్రమంలో గంట వెంకట రమరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రథంపై దేవుడిని ఊరేగిస్తూ ఊరేగింపులో విగ్రహాలను రథంపై ఎక్కించి ప్రజలు గొప్ప ఉత్సాహంతో పండుగ జరుపుకుంటారని,దేవుడిని రథంపై ఊరేగింపుగా చూడటం ద్వారా ప్రజలకు భక్తి, సంతోషం కలుగుతాయని నమ్ముతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు కొట్టె సందీప్,మాజీ ఎంపిటిసి కొలిపాక లక్ష్మీ సత్తయ్య, రాపెల్లి శంకరయ్య ,పింగిలి సుధాకర్, కాట తిరుపతి ,నిర్ల శ్రీనివాస్,వడాల ప్రసాద్,గ్రామ ప్రజలు మరియు హనుమాన్ మాలాధారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా లక్ష మల్లెల పుష్పార్చన

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి అధికారుల నివాసం బంగ్లాస్ ఏరియాలోని శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో వైశాఖ శుద్ధ పౌర్ణమి సందర్భంగా లక్ష మల్లెల పుష్పార్చ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా సోమవారం నిర్వహించారు. ఆర్జీ 1 సేవా సమితి అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డైరెక్టర్ ఆపరేషన్స్ సతీమణి మాలతి సూర్యనారాయణ, డైరెక్టర్ పిపి సతీమణి విజయ వెంకటేశ్వర్లు, రామగుండం రీజియన్ జీఎంల సతీమణులు, ఆలయ కమిటీ సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొని పుష్పార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఏరియాల జనరల్ మేనేజర్ల లలిత్ కుమార్,ఉమా, సుధా, లలిత, సునీత, అలివేణి, కృష్ణ, సోనాలి, నిర్మల తదితరులున్నారు.

## గౌతమ బుద్ధుడి బోధనలు ఆచరణ

జూలపల్లి,ప్రభాతవార్త:



గౌతమ బుద్ధ జయంతి సందర్భంగా సోమవారం రోజున వాడకాపూర్, దూళికట్ట బౌద్ధ క్షేత్రంలో 2569 గౌతమ బుద్ధ పూర్ణిమ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు హాజరైనారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ గౌతమ బుద్ధుడి ఆలోచన విధానాన్ని ఆచరించడం అభినందనీయమని వారి ఆశయాలు నేడు ప్రపంచవ్యాప్తంగా కొనసాగు తున్నాయని అన్నారు.బుద్ధ క్షేత్రానికి రావడానికి రహదారి సరిగా లేదని తెలిపారని,రానున్న రోజుల్లో తారు రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం బుద్ధపూర్ణిమ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దేవా శ్రీనివాస్ సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నేత్ర, అవయవ, శరీర, దాతల సంఘం సహకారంతో తన మరణానంతరం అవయము దానం చేస్తానని ముందుకు రావడంతో వారికి అవయదన పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ మొగురం రమేష్,జూలపల్లి ఎస్సై సనత్ కుమార్, సంతోష్,మాజీ ఎస్సై పుల్లయ్య,భూమయ్య, మానుమండ్ల శ్రీనివాస్, సంతోష్,సాగర్,బౌద్ధ మత సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు నర్సులు అందించే సేవలు ఎనలేనివి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

రోగులకు నర్సులు అందించే సేవలు ఎనలేనివని సింగరేణి కార్పొరేట్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ నర్సుల దేను పురస్కరించుకొని చీఫ్ మెడికల్ అధికారి కార్పొరేట్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ సెక్టర్ 3 డిస్పెన్సరీని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా నర్సింగ్ స్టాఫ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ 3 డిస్పెన్సరీ మెడికల్ సూపరెంటెండెంట్ డాక్టర్ మహిపాల్, వైద్య సిబ్బంది ఉన్నారు.




## ఆరోగ్య రక్షణలో నర్సులు అందిస్తున్న తోడ్పాటు అభినందనీయం : ఆర్జీ3 జి.యం

రామగిరి ప్రభాతవార్త:



అంతర్జాతీయ నర్సుల దినోత్సవం పురస్కరించుకొని రామగుండం3 ఏరియా డిస్పెన్సరీ ఆధ్వర్యంలో నిర్వహించిన నర్సుల దినోత్సవ వేడుకలను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకొచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు సందర్భంగా ఈ అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో నర్సులు అందించిన తోడ్పాటును ఈ రోజున గుర్తుచేసుకుంటూ ఉత్తమ సేవలు అందించిన నర్సులను సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. వేడుకలలో భాగంగా డిస్పెన్సరీలో ఉత్తమ సేవలు అందిస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సు కె.జ్యోతిరెడ్డి ని సన్మానించి, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్పెన్సరీ విభాగాధిపతి డా.వి.కళ్యాణ చక్రవర్తి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ ఆఫీసర్ డా.రామకృష్ణ, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఈసెట్ పరీక్ష

రామగిరి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఈసెట్ పరీక్ష సోమవారం మంతని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా ముగిసింది. ఆన్లైన్ పద్ధతిలో ఉదయం జరిగిన పరీక్షలో 100 మంది విద్యార్థులకు ఐదుగురు గైర్ హాజరుకాగా, 95 మంది పరీక్ష వ్రాసినట్లు ప్రిన్సిపల్ బి. విష్ణువర్ధన్ తెలిపారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగిరి ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## హెడ్ కానిస్టేబుల్‌కు ఏఎస్ఐగా పదోన్నతి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కొమ్మాని శ్రీనివాస్ ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. 1990లో కానిస్టేబుల్ గా ఎల్ఎండి పోలీస్ స్టేషన్లో ఉద్యోగంలో చేరి 2016లో గంభీరావుపేటలో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు. సోమవారం ఏఎస్ఐగా పదోన్నతి పొందగా శ్రీనివాస్‌కు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్టార్‌ను అందజేశారు. ఏఎస్ఐగా పదోన్నతి పొంద దంతో ఎస్సై వెంకటేష్ తో పాటు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# వడ్ల కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు

**వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఏఎంసి చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి**

ఎండపల్లి, ప్రభాతవార్త:

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించ వద్దని ఏఎంసి చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి అన్నారు, మండలంలోని కొత్తపేట, గుల్ల కోట ,పాతగుడూర్, రాజారంపల్లి ,గోడిశెలపెట్ గ్రామాలలో సోమవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వడ్ల కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, పరిశీలించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని, వడ్లు కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని ఈ సందర్భంగా అధికారులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, డైరెక్టర్ లు,



మహిపాల్ రెడ్డి, సంజీవ్, సత్యనారాయణ, పోలోజ్ శ్రీనివాస్, శ్రావణ్, మహేష్, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు , తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



## కలెక్టరేట్ లో రికార్డులు లేవంటున్నారు..

**తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలకు చర్యలు శూన్యం...**

**నిరక్ష్య ధోరణితో తప్పుడు సమాచారం ఇచ్చారా..?**

**లేక రికార్డులు మాయం చేశారా..**

**క్షేత్రస్థాయి విచారణ చేపట్టి న్యాయం చేయాలని కలెక్టర్ కు మహేష్ విజ్ఞప్తి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండల తహసీల్దార్ చిందం శ్రీనివాస్ విధుల దుర్వినియోగానికి పాల్పడి డమ్మీ డాక్యుమెంట్ తయారు చేసి అక్రమ పట్టా చేశాడని. జిల్లా కలెక్టర్ తోపాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి. హై కోర్టు ప్రధాన న్యాయమూర్తికి బాధితుడు బాస మహేష్ గతంలో పిర్యాదు చేశాడు. తన పిర్యాదుకు స్పందించి జగిత్యాల జిల్లా కలెక్టర్ ను విచారణ చేపట్టి. చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తూ. అదే ప్రతి కాపీని తనకు కూడ రిజిష్టారు పోస్ట్ తో పంపడం జరిగిందని. ఏండ్లు గడుస్తున్నా చర్యలు చేపట్టలేదని బాధితుడు ఆరోపించాడు. కలెక్టర్ కార్యాలయం తీసుకున్న చర్యలకు సంబంధించిన సమాచారం కొరకు సమాచార హక్కు చట్టం2005 ద్వారా దరఖాస్తు చూసుకోక తమ కార్యాలయానికి ఎలాంటి ఆదేశాలు రాలేవని ఇచ్చిన సమాచారం చూస్తే అప్పిలేట్ విభాగం సిబ్బంది నిరక్ష్య ధోరణితో తప్పుడు సమాచారం ఇచ్చారా లేక రికార్డులు మాయం చేశారా అని అనుమానాలు కలుగడంతో మరల ప్రజావాణిలో సోమవారం పిర్యాదు చేయాల్సి వచ్చిందని మహేష్ తెలిపాడు.

## పలు రూరల్ గ్రామాలలో విద్యుత్ అంతరాయం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం పలు రూరల్ గ్రామాలలో మంగళ వారం రోజున ఉదయము 8:30 గంటల నుండి 10:30 గంటల వరకు 11 కేవీ సోమనపల్లి ఫీడర్ లో 11 కెవి లైనుకి దగ్గర ఉన్న చెట్టుకొమ్మలు తొలగించడం ఉన్నందువలన హబ్సిపూర్ సంగంపల్లి సోమనపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు అని బి.సుందర్ ఏ ఏ ఈ పొలాస తెలిపారు

## సింగరేణి హైస్కూల్‌లో డంప్ మెన్, ట్రిప్ మెన్ పోస్టులకు వ్రాత పరీక్షలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి సెక్టార్3 ఉన్నత పాఠశాలలో 11 ఇంటర్నల్ డంప్ మెన్, ట్రిప్ మెన్ పోస్టులకు సోమవారం వ్రాత పరీక్షలు నిర్వహించారు. ఎస్ ఓ టూ జీఎం ఎం.రాముడు ముఖ్య అతిథిగా హాజరై ప్రశ్న పత్రాలను ఓపెన్ చేసి ప్రారంభించారు. ఈ పరీక్షలకు 108 మంది అంతర్గత అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 102 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వేణుగోపాల్, పాఠశాల హెడ్‌మాస్టర్ ఎన్.సుందర్ రావు పాల్గొన్నారు.

## టిజీ ఎఫ్ సెట్ ఫలితాలలో నవ్య జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు

**-అభినందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




టి జి ఎఫ్ సెట్ 2025 ఫలితాలలో నవ్య బాలికల జూనియర్ కళాశాల జగిత్యాల విద్యార్థినుల రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించగా అభినందించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ప్రకటించిన టీ జీ ఏ ఫ్ సెట్ ఇంజినీరింగ్ మరియు అగ్రికల్చర్ ఫార్మసీ 2025 ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభినందించారు. అగ్రికల్చర్ విభాగంలో సరిగల్ల శ్రియ రాష్ట్ర స్థాయి లో 631ర్యాంకు, ఇంజనీరింగ్ విభాగం లో అటుకాపురం శాలిని 7140 ,శ్రీమంతుల లాస్య 10287.గడిపెల్లి హాసిని 18161, జక్కుల హర్షిత10520 ర్యాంకులు సాధించారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యార్థినులు ర్యాంకులు సాధించడం లో విద్యార్థినులను ప్రోత్సహించిన కరెస్పాండెంట్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్ లను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, మహేష్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను ఆర్థికంగా, సామాజికంగా ఆదుకుంటామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ కోరారు. ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన వారికి అందాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ పిలుపు మేరకు సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి లో కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. అనంతరం భూమేశ్వర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో నిబంధన కేటాయింపులో దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. రాజీవ్ యువ వికాసం పథకం లో సిబిల్ స్కోర్ ప్రాధాన్యతను చూడవద్దని ఇలాంటి నిబంధన పెట్టడం వలన సామాన్యులకు అన్యాయం జరుగుతుందని ఎలాంటి నిబంధన లేకుండా దళితులకు ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించిన వారికి శాశ్వత నివాస పత్రాలు అందించాలని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ఇంటి స్థలం, పెన్షన్ మంజూరు చేయాలని, 2009 విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ స్కూళ్లలో 25శాతం రిజర్వేషన్ అమలు, రుణాల సబ్సిడీని చేయాలని 2018 2023 సంవత్సరం రుణాలను మంజూరు చేయాలని, ఇండస్ట్రీ కార్పొరేషన్ రుణాల సబ్సిడీలను విడుదల చేయాలని భూమేశ్వర్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిగిరి రాజకుమార్, ఆత్మకూర్ రాజేష్, జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్, డిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాచర్ల సురేష్, ఇరుగురాళ్ల ప్రభాకర్, సుంకే ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రం లోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయం లో పౌర్ణమి సోమవారం సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. అర్చకులు తిరునహరి సత్యనారాయణ చార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు గురిజాల బుచ్చిరెడ్డి సరిత దంపతులు అన్న ప్రసాదం అందించారు. లోకకళ్యాణార్థం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని కోరుతూ ప్రతి పౌర్ణమికి రామాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించి అన్న ప్రసాదం అందించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త అనంతుల భూమయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు

## గీతాశ్రమంలో వార్షికోత్సవ వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండలం ,తీగల ధర్మారం గ్రామంలో గల శ్రీకృష్ణ గీతాశ్రమం లో సోమవారం 45 వ వార్షికోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం వేళలో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణుడి మూలవిరాట్ కు అభిషేకం, గోపూజ, గీతా యజ్ఞం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇట్టి వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో సప్తమ బ్రహ్మోత్సవములు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో సప్తమ బ్రహ్మోత్సవములు సోమవారం సోమవారము ఆరోగ్య హోమము నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, అధ్యక్షులు పాల్తెపు శంకర్ ఆరుణ, గంగాధర్ విజయ, వోడ్నాల శ్రీనివాస్, వడ్లగట్ట శంకర్, భారతాల రాజసాగర్ పాల్గొన్నారు

# అర్హులకు యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్ మంజూరు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

అర్హులకు యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్ మంజూరు చేయాలనిలిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం కింద వచ్చిన దరఖాస్తుదారుల గతంలో ఏ్కడెనా ఎన్.పి.ఏ ఉందా, వారి క్రెడిట్ హిస్టరీ పరిశీలించి అర్హులైన జాబితా బ్యాంకర్ల ద్వారా సేకరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మే 14 వరకు ఎంపిడిఓలు మండలాల వారీగా బ్యాంకులో ఆమోదించిన అర్హుల జాబితా వివరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి గారికి సమర్పించాలని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా డిఆర్డిఓ అర్హుల జాబితా వివరాలను సంబంధిత ఎమ్మెల్యేలకు అప్పగించాలని, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యుల ఆమోదంతో తుది జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. రాజీవ్ యువ వికాసం తుది జాబితా ప్రకారం లబ్ధిదారుని పేరు మీద బ్యాంకు ఖాతా ప్రారంభించాలని, జూన్ 1 లోపల యువ వికాసం యూనిట్ మంజూరు పత్రాలు జారీ చేయాలని,



రాష్ట్ర అవతరణ దినోత్సవం నుంచి యూనిట్ల గ్రౌండిరగ్ పై శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పి సీఈఓ నరేందర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతితో బాధ్యతలు కూడా పెరుగుతాయి

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**
**హెడ్ కానిస్టేబుల్స్‌కు ఎఎస్ఐలుగా పదోన్నతి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

పదోన్నతితో విధుల్లో మరింత బాధ్యతలు కూడా పెరుగుతాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఎఎస్ఐలుగా పదోన్నతి పొందిన సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వారి కార్యాలయంలో అభినందించి, ర్యాంక్ పదోన్నతి చిహ్నాంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన పోలీస్ అధికారులతో మాట్లాడుతూ పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితోపాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణా యుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ



పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సిపి అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన ఉత్తమ పోలీస్ సేవలు అందించాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెరిగే రీతిలో ప్రజలతో వ్యవహరించాలని సూచించారు

# గౌతమ బుద్ధుని బోధనలు ఆచరణీయం

**పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట**

ప్రభాతవార్త-ఎలిగేడు:



ప్రపంచ శాంతి స్థాపనకు గౌతమ బుద్ధుని సిద్ధాంతాలు ఆచరణీయమైనయని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు సోమవారం గౌతమ బుద్ధుని 2569 జయంతిని పురస్కరించుకొని పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరుణ దయ సౌభ్రాతృత్వం బుద్ధుని బోధనలతో ప్రపంచంలో మార్పు సంభవించింది అన్నారు దుఃఖము ద్వారానే బాధలు వస్తున్నాయని దుఃఖం పోగొట్టుకోవడానికి మనసును శాంతియుతంగా ఉంచుకోవాలని గౌతమ బుద్ధుని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు దూళికట్ట బౌద్ధ క్షేత్రం గత ప్రభుత్వం నిధులు కేటాయించక నిరక్ష యృం చేసిందన్నారు బుద్ధ క్షేత్రానికి వెళ్లే రోడ్డు చేస్తానని హామీ ఇచ్చారు ధూళికట్ట బౌద్ధ క్షేత్రాన్ని పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో బుద్ధ జయంతి కమిటీ గౌరవ అధ్యక్షుడు బాలసాని పరుశ రాములు గౌడ్ కమిటీ సభ్యులు సుల్తాన్పూర్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు మాజీ సర్పంచి ఆకుల మహేందర్ పుల్లారావు బోధిష్టులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విద్యార్థుల, యాజమాన్యం పట్ల ప్రభుత్వ నిరక్ష్యం సరికాదు

**పరీక్షల నిర్వహణపై పునరాలోచన చేయాలి**
**పెండింగ్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి**
**జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్**

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

ప్రయివేట్ డిగ్రీ కళాశాల విద్యార్థులు, యాజమాన్యం పట్ల ప్రభుత్వ నిరక్ష యృం సరికాదని జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. డిగ్రీ విద్యార్థులు, యాజమాన్యం సమస్యలు దృష్టిలో ఉంచుకొని వాటి పరిష్కారం చేయాలనీ కోరుతూ బీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరెట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ బీ ఎస్ లత ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ శాతావాహన యూనివర్సిటీ పరిధిలో విద్యార్థులు, యాజమాన్యం తీవ్రంగా ఇబ్బందులు ఎదురు కుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష యృం వల్లనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. కళాశాల కు సంబంధించిన 6వ సెమిస్టరు పరీక్షల నిర్వహణపై తీవ్ర గందరగోళం ఏర్పడిందన్నారు. ఈ నెల 14 నుంచి పరీక్షల షెడ్యూల్ విడుదల చేయడం, నేటికీ హాల్ టికెట్ లు రాక ఇబ్బందులు ఎదుర్కోవడం తో విద్యార్థులు ఒత్తిడికి గురవుతు న్నరన్నారు. యూనివర్సిటి వైస్ ఛాన్స్ లర్ మొండి ప్రవర్తన కారణంగా ఇలాంటి పరిస్థితి ఏర్పడిం దనే ప్రచారం సాగుతుందన్నారు. ఇలాంటి వైఖరి సరికాదని, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకోని పోయి పరిష్కారం కోసం ప్రయత్నం చేయడంలో వైస్ ఛాన్స్ లర్ విఫలం అయ్యారని ఆరోపించారు. ప్రభుత్వం సైతం మొండి వైఖరి విధానం కాకుండా విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం కు పెండింగ్ బిల్లులు చెల్లించడం తో పాటు, విద్యార్థుల పరీక్ష ల నిర్వహణపై పునః పరిశీలన చెయ్యాలని కోరారు. ప్రభుత్వం, యూనివార్సిటీ అధికారులు తమ పంతం నెగ్గించుకునేందుకు యాజమాన్యం లను బెదిరించడం, విద్యార్హులని ఒత్తిళ్లకు గురి చేయడం సరికాదన్నారు. యాజమాన్యం, విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉండి, ప్రభుత్వం పై పోరాటానికి సిద్ధంగా



ఉంటామని వసంత స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యల పట్ల స్పందించిన జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ తో ఫోన్ లో మాట్లాడగ, ప్రభుత్వం నిర్ణయం అని దీనికి యూనివర్సిటీ తరుపున చేసేది ఏమి లేదని పేర్కొన్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేయాలనీ వసంత విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మహేష్ అర్బన్ మండల అధ్యక్షుడు తుమ్మ గంగాధర్ రాయకల్ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ కో ఆర్డినేటర్ శ్రీధర్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రావు చింత గంగాధర్ రిజ్వాన్ హరీష్ ప్రణయ్ ప్రతాప్ భగవాన్ సాయి వెంకట్ తదితరులు

# నిర్ణీత గడువులోగా దరఖాస్తులు పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి లో ప్రజల నుంచి దరఖాస్తులు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను సానుకూలంగా స్పందించారు. ప్రజావాణి ద్వారా వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు , మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో అభివృద్ధి పనులకై రూ.3కోట్లు కేటాయింపు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండంలో అభివృద్ధి పనులకై రూ.3కోట్లు కేటాయించబడ్డాయని రామగుండం ఎమ్మెల్యే తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడిని రామగుండం ఎమ్మెల్యే కలిసి రామగుండం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు బడ్జెట్ కేటాయించాలని కోరగా, సానుకూలంగా స్పందించిన మంత్రి దాదాపుగా 3కోట్ల రూపాయలు కేటాయించారని తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపంలోని రాజీవ్ రహదారిపై సిమ్స్ కాలేజీని, దాని అనుబంధ జిజిహెచ్ ఆసుపత్రిని కలుపుతూ ఫుట్ ఓవర్ బ్రిడ్జి, సిమ్స్ కాలేజీ ముందర అందమైన ముఖ ద్వారాన్ని నిర్మించుటకై దాదాపుగా రూ.3 కోట్ల రూపాయలు సంబంధిత మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి ఆ పనుల గురించి తెలుపగా, వెంటనే సానుకూలంగా స్పందించి డబ్బులు కేటాయించినందుకు వారికి రామగుండం నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రోడ్లు, భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డిని కలిసి పనుల గురించి మాట్లాడారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షణలో పాల్గొన్న భక్తులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అంబారి పేట గ్రామం లో స్వయంభుగా వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వెనుక భాగంలో తిరుపతి నుండి విగ్రహాలు తెచ్చి దశాబ్దం క్రితం పున ప్రతిష్ట చేయడం జరిగిందని ఈమధ్య గిరి ప్రదక్షి ణ చేయడానికి అనువుగా గుట్ట చుట్టూ రోడ్డు సౌకర్యం కూడా కల్పించడం జరిగిందని ఆలయ ఫౌండర్ మాకునూరి జితేందర్ రావు సన్ ఆఫ్ పాపారావు తెలిపారు. ప్రతి పౌర్ణమి రోజు వందల మంది భక్తులు గిరి ప్రదక్షణ చేస్తున్నారని అన్నారు. గిరి ప్రదక్షణ చేయడం వల్ల కోటి జన్మల పాపాలు కూడా తొలగిపోతాయని శాస్త్రం చెందుతుంది. సోమవారం బుద్ధ వ్యాస పౌర్ణమి సందర్భంగా జగిత్యాల లక్ష్మీ ్మ గణేష్ మందిరం సత్సంగ్ సభ్యులు శిరిడి సాయిబాబా సత్సంగ్ సభ్యులు, వివిధ సత్సంగాల సభ్యులు, డ్రెస్ కోడ్ ధరించి మాతలు, పురుషులు, గిరి ప్రదక్షి ణ చేయడం జరిగిందని, ఈ గిరిప్రదక్షి ణలో దాదాపు 1000 మంది భక్తులు పాల్గొన్నారని సామాజిక కార్యకర్త త వు టు రామచంద్రం తెలిపారు. జగిత్యాల నుండి వచ్చిన భక్తులందరికీ, జగిత్యాల కు చెందిన మారకైలాసం గురుస్వామి, కుటుంబ సభ్యులు అల్పాహారం ఏర్పాటు చేశారు. మాకునూరి జితేందర్ రావు జగిత్యాల నుండి వచ్చిన భక్తులకు, ఆలయం తరఫున ఒక లడ్డు, సిరప్రసాదం, భగవంతుని ప్రత్యేక దర్శనం చేయించారని తవుటు రామచంద్రం తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో ఫౌండర్ మాకు నూరి జితేందర్ రావు, తాజా మాజీ సర్పంచ్ గంగాధర్, ఆలయ చైర్మన్ మల్లేశం, వివిధ సత్సంగ సభ్యులను సమీకరించి కార్యక్రమాన్ని నిర్వహించిన బొంతపల్లి వినోద్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు స్వామి, నరసింహస్వామి, తవుటు రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

